# ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అత్యంత కీలకమైనది

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**



కడప, మేజర్‌న్యూస్ : ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ ఘట్టం అత్యంత కీలకమైనదని, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ పరిశీలన, అవగాహనతో చేపట్టాలని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. శనివారం నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు.. కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పిఓలు, ఏపీవోలకు పలు సూచనలిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని అన్ని

6లో


17 తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

14 ఆదివారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


# రాజంపేటను అభివృద్ధి చేసుకుందాం

**ఎన్నికల సన్నాహ సమావేశానికి హాజరైన చమర్తి, సుగవాసి**



వీరబల్లి, మేజర్‌న్యూస్: అసెంబ్లీకి సైకిల్ గుర్తుపై పార్లమెంటుకు కమలం గుర్తుపై ఓటేసి ఘన విజయం అందించాలని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చెమర్తి జగన్‌మోహన్ రాజు, రాజంపేట టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం వీరబల్లి మండలం నందు టీడీపీ, జనసేన, భాజపా ఉమ్మడి పార్టీల ఎన్నికల సన్నాహక, ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. చమర్తి జగన్ మోహన్ రాజు అధ్యక్ష తన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరై నాయ కులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు బాబు సూపర్-6, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని,సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా, బీజేపీ రాజంపేట పార్ల మెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుకు,రాజంపేట టీడీపీ ఎమ్మెల్యేగా సుగవాసి బాలసుబ్రహ్మణ్యంకి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి, వేపించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని రాజంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందా మని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు భాను గోపాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, సీనియర్ నాయకులు రెడ్డప్పరెడ్డి, సురేందర్ రెడ్డి,సర్పంచ్ నాగార్జున ఆచారి, నాగభూషణం నాయుడు, నాగసుబ్బయ్య నాయుడు,మాజీ సర్పంచులు

6లో



# విజేయుడు ఎవరో?



**శ్రీకాంత్ రెడ్డి, రాముడు పోటా పోటీగా ప్రచారం**

**నియోజకవర్గ ప్రజలు ఎవరిని ఆదరిస్తారో? .. గెలుపు ధీమాలో ఇరు పార్టీల అభ్యర్థులు**

**జగనన్న సంక్షేమ పథకాలే తనకు శ్రీరామరక్ష అంటున్న వైసీపీ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి**

**ఒక్క సారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటున్న టిడిపి అభ్యర్థి రాముడు**

రాయచోటి, మేజర్‌న్యూస్: ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో పులివెందుల తర్వాత అంత ప్రతిష్టాత్మక నియోజక వర్గం రాయచోటి నియోజక వర్గం అని చెప్పవచ్చును. ఈ నియోజక వర్గంలో అధికార వైకాపా పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి. ప్రతిపక్ష పార్టీ తెలుగు దేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్నికల బరిలో నిలవడంతో రాయచోటి నియోజకవర్గ రాజకీయాలు ఎండల్ని మించి వేడెక్కాయని చెప్పవచ్చును. రాయచోటి నియోజక వర్గంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి. ఈ నియోజక వర్గంలో వైసిపి పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గడికోట శ్రీకాంత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఈయన 1999లో రాజకీయ అరంగ్రేటం చేసి 2009లో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొంది అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొలువులో పనిచేసి అనతి కాలంలోనే అందరి మన్ననలు పొందారు. అనంతరం 2012లో బై ఎలక్షన్ రావడంలో మళ్లీ రెండవ సారి ఎమ్మెల్యేగా శ్రీకాంత్ రెడ్డి గెలుపొందారు. అనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం అభ్యర్థి రమేష్ కుమార్ రెడ్డి పై శ్రీకాంత్ రెడ్డి గెలుపొందారు. అనంతరం 2019లోజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా మూడవ సారి ముచ్చటగా శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. ప్రస్తుతం 2024లో నాలుగవ సారి ఎమ్మెల్యేగా గెలువడానికి అనునిత్యం ప్రజలను ప్రసన్నం చేసుకుంటూ జగనన్న చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు దుసుకొని పోతున్నారు. రాయచోటి నియోజక వర్గంలో తాను చేసిన అభివృద్ధి గతంలో ఎవ్వరు చేయలేదని మరోక్క మారు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రచారం చేస్తున్నారు. జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు తనకు శ్రీరామ రక్ష అని.. నియోజక వర్గ ప్రజలు జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించి మళ్లీ పట్టం కడుతారని ధీమాలో ఉన్నారు. ప్రతి పక్ష పార్టీ నేతలు చేస్తున్న విమర్శలకు తాను ప్రతి విమర్శలు చేయబోనని వారి విజ్ఞతకే వదిలేస్తానని బహిరంగంగానే చెబుతున్నారు. ఇక టీడీపీ అభ్యర్థిగా రంగంలో దిగిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 2003లో రాజకీయ ఆరంగ్రేటం చేశారు. మాజీ శాసన సభ్యులు దివంగత మండిపల్లి నాగిరెడ్డి కుమారుడు రాంప్రసాద్ రెడ్డి.అదే విధంగా రాముడు అన్న కూడా మండిపల్లి నారాయణ రెడ్డి ఎమ్మెల్యేగా పనిచేశారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు సేవ చేస్తూ అపదలో ఉన్న వారికి ఒక అన్నగా తోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందారు. రాంప్రసాద్ రెడ్డి ప్రజల్లో సౌమ్యుడిగా,నీతి నిజాయితీలకు మారు పేరు తెచ్చుకున్నారు. ఈ నియోజక వర్గంలో విజయం

4లో

# పెద్దిరెడ్డి కుటుంబానికి పిచ్చి ముదిరింది

**మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి**



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డిలు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ బిజెపి, జనసేన పార్టీలు ముక్క రూపనంద రెడ్డి నేతృత్వంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తాను ఉమ్మడి ముఖ్యమంత్రిగా పనిచేసిన సందర్భంలో ఇటీవల మంత్రి ఆయన కుమారుడు మిథున్ రెడ్డిలు తానే రాష్ట్రాన్ని విడదీశానని చెప్పడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ విభజన చేపట్టిన సందర్భంలో తాను భరించలేక ముఖ్యమంత్రి పదవిని వదులుకున్నానని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలకతీతంగా

6లో

# షాజహాన్ బాషా గెలుపునకు రజకులంతా ఏకం కావాలి

**రాష్ట్ర రజక సంఘాలు ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య పిలుపు**



రామసముద్రం,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం, రెడ్డివారిపల్లి పంచాయతీ, దివిటివారిపల్లి నందు రజక సంఘం నాయకులతో మదనపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు,రాష్ట్ర రజక సంఘాలు ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య సమావేశమయ్యారు.రజక సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి,రజక సంఘం నాయకులు గోపాల్ తదితరులతో కలసి ఈ సమావేశంలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 25 కుటుంబాల తెలుగుదేశం పార్టీకి మద్దతును ప్రకటించాయి. మదనపల్లి ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రామసముద్రం మండలం తంసానోళ్ల పల్లి, నారేవారి పల్లి, జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.ఈ సందర్భంగా ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

6లో

## ఆవోపా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్



వేంపల్లె మేజర్ న్యూస్: ఆవోపా ఆధ్వర్యంలో నేడు ఆదివారం హెూమియో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు బైరి శెట్టి సునీల్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఆవోపా ద్వారా పేదలకు వివిధ రకాల వైద్య సేవలతో పాటు ఇతరత్రా సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రముఖ హెూమియో డాక్టర్ క్రిష్టపాటి శేషపాణిచే వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారన్నారు. స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందని, పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెూమియో చికిత్స ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరారు.

## భువనేశ్వరి సత్య పుట్టినరోజు వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం, నీరుగట్టువారి పల్లెకు చెందిన ప్రముఖ బీసీ నాయకులు భువనేశ్వరి సత్య జన్మదిన వేడుకలు జరిగాయి. శనివారం పట్టణంలోని రోటరీ క్లబ్ నందు సీడ్ మల్లికార్జున నాయుడు,యాదగిరి దొరస్వామి నాయుడు, గుండాల రామచంద్ర, మస్తాన్ రెడ్డి, ప్రవీణ్, సాయిలు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిని చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం,పదిమందికి మంచి చేయాలనే గుణం కలిగిన వ్యక్తి భువనేశ్వరి సత్య అని కొనియాడారు. చేనేత కార్మిక కుటుంబం నుంచి వచ్చిన ఆయన చేనేత కార్మికుల సమస్యలపై నిర్విరామ పోరాటం చేశారన్నారు. ఆపదలో ఉన్న చేనేత కార్మికులకు అండగా నిలిచారన్నారు. ప్రతి ఏడాది ఆయన జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. సమాజ శ్రేయస్సు కోసం పరితపించే భువనేశ్వరి సత్య ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని కాంక్షించారు.

## ఎస్ఇబి స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్ఇబి ఏసీ



ములకలచెరువు, మేజర్ న్యూ స్, ఏప్రిల్ 13: ములకల చెరువు ఎస్ఈబి స్టేషన్‌ను శనివారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అసిస్టెంట్ కమిషనర్, (మంగళ గిరి) ఎం.సుధాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీ లించారు. రాబోవు అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ములకల చెరువు పరిధిలోని నాటుసారా స్థావరాలు కర్ణాటక మద్యం విక్రయాలపై దాడులు తీవ్రతరం చేయాలని,పాత నేరస్తులందరిని బైండోవర్ చేయాలని మద్యం అక్రమ నిల్వలుపై పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. తరచుగా కర్ణాటక సరిహద్దు వెంబడి ఉన్న చెక్ పోస్టలను తనిఖీ చేయాలని ఇతర రాష్ట్రాల మద్యం రాకుండా కట్టడి చేయాలని విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎస్ఈబి స్టేషన్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ సిబ్బందికి హెచ్చరించారు.

## ఓబయ్యకు విశ్వనాథరెడ్డి ఆర్థిక సాయం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ళ మండలము రామాయపల్లి గ్రామ వాస్తవ్యులు వైయస్సార్ సిపి సచివాలయ కన్వీనర్ అల్లూరి ఓబయ్య ఇటీవల అనారోగ్యానికి గురై, చికిత్స పొంది ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి అల్లూరు ఓబయ్యని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, పోరుమామిళ్ల పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్ వైఎస్ ఆర్సిపి జిల్లా జాయింట్ సెక్రెటరీ హబీబ్ భాషా, నాయుడు, దాదా పీర్, రంగాచారి, బాబు, వార్డ్ నెంబర్ షరీఫ్, రమణయ్య వైయస్సార్ సిపి నాయకులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధంపై మాటతప్పిన సీఎం జగన్

### ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ధ్వజం



మదనపల్లె,మేజర్ న్యూస్ : సంపూర్ణ మద్యపాన నిషేధం అంటూ జగనన్న తీసుకువచ్చిన నాసిరకం మద్యంతో 30వేల మంది కిడ్నీలు, లివర్ ఫెయిల్యూర్ వలన చనిపోవడం జరిగిందని ఉమ్మడి పార్టీల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఆరోపించారు. శనివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం సేవించి 35లక్షల మంది అనేక రకాల అనారోగ్య పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రజలు సేవిస్తున్నది మద్యం కాదని పూర్తిగా అది యాసిడ్ అన్నారు. ప్రభుత్వం ఉండేది ప్రజల రక్షణ కోసమా,ప్రాణాలు తీసేదానికోసం వుందా అని ప్రశ్నించారు. సంపూర్ణ మద్య పానం నిషేధం చేస్తామన్న జగనన్న మాట ఏమైందని నిలదీశారు.హామీని విస్మరించిన జగనన్నకు మహిళలోకం ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ఎక్కడ చిత్తశుద్ధి లేదన్నారు. వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి మోస పోవద్దని హితవు పలికారు. ఉమ్మడి పార్టీల ఎన్డిఏ ప్రభుత్వం అమల్లోకి రాగానే వాలంటీర్లకు నెలకు పదివేలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. వాలంటీర్లను రాజీ నామా చేపించి,మీ సేవలను వాడుకోని ఎన్నికల్లో లబ్దిపొంది అధికారంలోకి రావడానికి మాత్రమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడెం సిద్ధప్ప, నాగూర్ వలి, షంషీర్, కంచర్ల మల్లికార్జున నాయుడు, కత్తి లక్ష్మన్న, ముంబై దుర్గా, జీవీ నాయుడు,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి), బ్యాంకు రమణ, హెూటల్ శంకర్, చంద్రశేఖర్, బాబు నాయుడు, వేమయ్య పాల్గొన్నారు.

## మసీదుకు పదిలక్షల విరాళం ప్రకటించిన విజయసాగర్ రెడ్డి



వీరబల్లి, మేజర్ న్యూస్ వీరబల్లి మండల కేంద్రం గడికోట రోడ్డులో ఉన్న మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయ సాగర్ రెడ్డి(మదన్ రెడ్డి)పదిలక్షల విరాళాన్ని ప్రకటించి తక్షణం రెండులక్షలు స్థానిక మసీదు కమిటీకి అందజేశారు. స్థానిక ముస్లింలు అబ్బాస్, తోపిక్, కరిముల్ల, బాబ్జి, హబీబ్ విజ్ఞప్తి మేరకు వారికి ఈ మొత్తాన్ని అందజేసి పనులు మొదలు పెట్టమని చెప్పారు. నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు. ఎంత మొత్తమైనా తాను భరిస్తానని మంచి నాణ్యతతో గోడను నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం నేతలు విజయ సాగర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎస్వీ జయరామిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్య దర్శిగా సీనియర్ నేత ఎస్వీ జయరామిరెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం టిడిపి రాష్ట్ర అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. తనకు ఈ పదవి బాధ్యతలు కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానన్నారు. అలాగే టిడిపి అధిష్టానం ఆదేశాల ప్రకారం అందరిని కలుపుకుని ముందుకు వెళ్తమని, బలోపేతం దిశగా అడుగులు వేస్తామన్నారు.

## ప్రపంచ దేశాలు మెచ్చిన నేత బాబాసాహెబ్ అంబేద్కర్

కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: జై భీమ్ మాల మహాసేన రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెకొండు సంపత్, చైతల్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వారోత్సవాలులో భాగంగా శనివారం ప్రేమలయం నిరాశ్రీన్నుల వసతి గృహంలో నిరాశ్రీన్నులకు దుప్పట్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సేవా తాత్పరులు యువ నాయకులు ఉమైర్, రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. మొదటగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చిన భారత దేశం గర్వించదగ్గ నేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని అయన అందించిన రాజ్యాంగం ద్వారానే నేడు ప్రజలు స్వేచ్ఛ, సౌభ్రతృత్వం తో అన్ని హక్కులు పొంది సంతోషం గా వున్నారని తెలిపారు

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ...



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 13: ములకల చెరువు మండలంలోని ముంబై- చెన్నై జాతీయ రహదారిపై శనివారం సీఐ తమ్మిశెట్టి మధు తన సిబ్బందితో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వచ్చే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎస్సై తిప్పేస్వామి, ఏఎస్ఐ భాస్కర్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఉపాధి పనులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద పనులు జరుగుతున్నాయి ఈ వేసవిలో పనులు బాగా జరుగుతున్నప్పటికీ కూలీలకి కొన్నిచోట్ల సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది లకు గురవుతున్నారు తాగునీరు ప్రథమ చికిత్స పెట్టే పనులు చేసి కొంత సేపు విశ్రాంతి తీసుకున్నందుకు టెంట్ లేకపోవడం గమనార్ధమని ప్రజలు చర్చించు కుంటున్నారు వేసవి కావడంతో ఎండలు భగవగమనటంతో వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉందని దీనిపైన పైఅధికారులు దృష్టి పెట్టి ప్రతి వర్క్ సైటుకు వెళ్లి వసతులు కల్పించాలని చిట్వేల్ మండల హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షుడు ఏం జనార్ధన. సమతా సైనిక్ దళ్ రైల్వే కోడూరు ఇంచార్జ్ మోచర్ల నారాయణస్వామి తెలిపారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

### సిఐ చాంద్ బాషా



వేంపల్లె మేజర్ న్యూస్: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ చాంద్ బాషా హెచ్చరించారు. శనివారం స్థానిక ఉర్దూ హైస్కూల్ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఎన్నికల నైపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ప్రజలు ప్రశాంత వాతావరణం మధ్య జీవనం సాగించాలన్నారు. చిన్న చిన్న గొడవలకు దూరంగా ఉండాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్య క్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు అయ్యవారురెడ్డి, శ్రీనివాసులు, కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.

## జగనన్న ఆశీర్వదించండి: కోళ్ల భాస్కర్



యర్రగుంట్ల మేజర్ న్యూస్ రానున్న సార్వత్రిక ఎన్నికలలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేయలాని శనివారం మండలంలోని చిలమ కూరు కదిరివారి పల్లె, కలమల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ సంక్షేమ పథకాలు అందించిన జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. నిత్యం ప్రజలలో తిరుగుతూ ప్రజల సమస్యల కోసం అహర్నిశలు పాటుపడే ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలను నాయకులను గెలిపించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకొని వస్తే, అధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రామంజి, రాంప్రసాద్, నాగార్జున, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### టిడిపి నుండి నలుగురు మహిళల బహిష్కరణ

కడప సిటి మేజర్ న్యూస్: పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, పార్టీపై పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నగర కమిటీ, నగర మాజీ మహిళా అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి, స్వర్ణలత తాటగిరి నిర్మల, విజయలక్ష్మిలను రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పార్టీ నుండి బహిష్కరించినట్లు టిడిపి నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి శనివారం లేక ద్వారా తెలియపరిచారు. ఇకపై పార్టీ, పార్టీ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోవడం తప్పదన్నారు

# తుమ్మల పెద్ద కొండారెడ్డి బ్రదర్స్ వైకాపా నుండి తెదేపాలో చేరిక



ఖాజీపేట (మైదుకూరు) మేజర్ న్యూస్ దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తుమ్మల వీర మునిరెడ్డి కుమా రులు వైకాపా నాయకులు తుమ్మ ల పెద్ద కొండారెడ్డి, తుమ్మల శివ శంకర్ రెడ్డి, తుమ్మల నారాయణ రెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి శనివారం మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు . అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత.స్థానం కల్పిస్తానని అందరు నాకోసం కష్టపడి పని చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిదని, మీకు ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# దోపిడి, దొంగల రాజ్యానికి చరమగీతం పాడండి

### టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలోనూ, ప్రొద్దుటూరులోను దోపిడి పాలనకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఉందని టిడపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ రోడ్డులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం అంతా దోపిడికి పాల్పడుతూ దొంగల రాజ్యంలా పాలన సాగిస్తు న్నారన్నారు. మద్యం నిషేధం అంటూ నమ్మబలికి అధికారంలోకి వచ్చాక మద్య నిషేధాన్ని పక్కన పెట్టి రాష్ట్రంలో జే బ్రాండ్లను ప్రవేశపెట్టి పేద, మధ్య తరగతి వారిని దోచుకుంటున్నారని అన్నారు. వాలంటీర్లు ఎవ్వరూ రాజీనామ చేయాల్సిన అవసరం లేదని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే అని వాలం టీర్లకు చంద్రబాబు హయాంలో రూ.10వేల వేతనం ఇస్తాం అన్నారు. క్యాలి ఫైడ్ ఉన్న వారికి పదోన్నతులు కల్పిస్తామని అన్నారు. వాలంటీర్లు ఎవ్వరూ భయ పడాల్సిన అవసరం లేదని వైసీపీ నాయకుల మాటలు నమ్మొద్దన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ బాలయ్య, వెంకటకొండయ్య పాల్గొన్నారు.

# రూ. 19 లక్షలు నగదు పట్టివేత



రాజుపాళెంమేజర్ న్యూస్ : వాహానాల తనిఖీలో భాగంగా గోపాయపల్లె చెక్ పోస్టు వద్ద ఎలాంటి రసీదులులేని రూ.19 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం సాయంత్రం రాజుపాళెం ఎస్ఐ పి.తులసి నాగ ప్రసాద్ తెలిపారు వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదే శాల మేరకు డి.ఎస్.పి మురళీధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేసి అక్రమంగా నగదు తీసుకుపోతే సోదాలు నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం కొండూరు గ్రామానికి చెందిన అయిరెడ్డి నాగ నాగలింగేశ్వర రెడ్డిని తనిఖీ చేయగా 19 లక్షలు నగదు లభ్యమయిందన్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు చూపించకపోవడంతో సీజ్ చేశామన్నారు ఈ తనిఖీలో ప్రొద్దుటూరు రెండవ టౌన్ సిఐ జి.అబ్దుల్ కరీం మూడవ టౌన్ ఎస్ఐ జ్యోతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానంద రెడ్డికి నివాళులర్పించిన షర్మిల, సునీత రెడ్డి

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఘాట్ లో వైయస్ వివేకానంద రెడ్డి కి, వైఎస్ కుటుంబ సభ్యుల కు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మరియు వివేక కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్ రెడ్డి, బావమరిది శివ ప్రకాష్ రెడ్డి నివాళులర్పించారు. వైఎస్ షర్మిలా రెడ్డి కడప ఎంపీగా పోటీ చేస్తున్న సందర్భంగా వారు ప్రచారం కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం పులివెందుల నియోజకవర్గం లోని ఐదు మండలాల తో పాటు పులివెందుల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో షర్మిలారెడ్డి సునీత ఇద్దరూ వివేక హత్యపై ప్రజలకు వివరించారు. రాత్రికి వారు పులివెందులలోనే బస చేశారు. శనివారం షర్మిల సునీత రెడ్డితో వైయస్ కుటుంబీకుల స్మశాన వాటిక కి చేరుకొని ముందుగా దివంగత మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి సమాధిపై పూలమాలలు వేసి అక్క చెల్లెలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దివంగత వైయస్ రాజారెడ్డి, వైయస్ జయమ్మ సమాధిపై పూల మాలలు వేశారు. వైయస్ కుటుంబ సభ్యుల సమాధులపై అక్క చెల్లెలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## షర్మిల, సునీత మాటలు అదుపులో ఉంచుకోవాలి

### పులివెందుల పట్టణ మహిళా కౌన్సిలర్లు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఏపీసిసి అధ్యక్షురాలు షర్మిల సునీత మాటలు అదుపులో ఉంచు కోవాలని నోటికి వచ్చినట్లు విమర్శలు చేయడం తగదని పులి వెం దుల పట్టణ మహిళా కౌన్సి లర్లు హితవు పలికారు. షర్మిల సునీత కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి చేయ బోవు అభివృద్ధిని గురించి, ఏ ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్నారు అని ప్రజలకు తెలియచెప్పాలి కాని ఎదుటి వారిపై వ్యక్తిగత దూషణలు చేయడం మంచిది కాదని అన్నారు. వ్యక్తి గత లబ్ధి కోసం నోటికి వచ్చినట్లు విమర్శలు చేయడం తగదని అన్నారు. మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలం గాణలో పార్టీ పెట్టి అక్కడ ఏమీ చేయలేక మన రాష్ట్రానికి వచ్చి వ్యక్తిగత లబ్ధి కోసం లేని పోని విమర్శలు చేసి లబ్ధిపొందాలను కోవడం షర్మిలకు తగదన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి హత్య చేయడం ఎవరైనా చూశారా అని ఏమీ తెలియ కుండానే అవినాష్ రెడ్డినే చేశారని ఏ విధంగా చెప్పగలుగు తున్నారని వారు ప్రశ్నించారు. నేరస్తులను గుర్తించడానికి పోలీస్ వ్యవస్థ ఉందని తప్పు చేసిన వారిని శిక్షించడానికి కోర్టులు ఉన్నాయన్న విషయం గుర్తుపెట్టు కోవాలన్నారు. వైయస్సార్ బిడ్డగా, జగన్ మోహన్ రెడ్డి చెల్లెలు కాబట్టి మరోసారి హెచ్చరిస్తు న్నాం. ఇలాంటి తప్పుడు మాటలు మాట్లా డడం మానుకోవాలి అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ అత్యధిక మెజార్టీ సాధించడం మళ్లీ ప్రభుత్వం చేపట్టడం ఖాయమని ఎంపీ అవినాష్ రెడ్డిని కూడా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, కాంతమ్మ, లక్ష్మీప్రసన్న, కుల్లాయమ్మ, సాహిద, గుల్జార్ కౌన్సిలర్ పాల్గొన్నారు.

# వైసిపి నుంచి 200 కుటుంబాలు టిడిపిలో చేరిక



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజవర్గం చిట్వే ల్ మండలంలో పోలోపల్లి , నేతివారి పల్లి, సిద్ధారెడ్డిపల్లి, కె.వి. ఆర్.ఆర్ పురం, పంచాయతీ ల్లోనియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ముక్క రూపానంద రెడ్డి తనయుడు సాయి వికాస్ రెడ్డి చెర్లోపల్లి రంగయ్య , రాజుగుంట సర్పంచ్ నరసింహ, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు, ఎంపీ టీసీ శివయ్య, చేతుల మీదుగా టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

సిద్ధారెడ్డిపల్లి సర్పంచ్ సేతు శంకరయ్య, నేతువారిపల్లి సర్పంచ్ గుండాల యాదవ్, పోలోపల్లి ఎంపీటీసీ కిష్టయ్య యాదవ్, కెవిఆర్ ఆర్ పురం వెలగచర్ల వెంకటయ్య, ఆధ్వర్యంలో 200 కుటుంబాలు చేరిక. ఆనాల నారాయణ, పోతినేని పెంచలయ్య, మంద మహేష్, తలపాక ఈశ్వ రయ్య, ఆనాల రమణయ్య, యానాది, సేతు సురేంద్ర, చంద్ర, కిషోర రెడ్డి, సేతు నాగేశ్వర, తిరుమల శెట్టి చలపతి, నూరి సుబ్బరాయుడు, నరసింహులు, సత్యనారాయణ, మందకన్నయ్య, ఈశ్వరయ్య హరిబాబు, పగడాల వెంకటయ్య, పోలి సూరిబాబు పవన్‌కుమార్ రెడ్డి, మధు, పామూరు నరసయ్య, పామూరు వెంకటేష్, మునిగిల బుజ్జియ్య, సింగమల నరసింహులు, నూకరాజు శ్రీని వాసులు, శ్వేత లక్ష్మీ నరసయ్య, నాగేశ్వరరావు, ఏపీని మిట్ట ఈశ్వరయ్య, పేరూరు రమణయ్య, ఆనంద్, మట్టిపు శివయ్య, సనుబోయిన లాలూ ప్రసాద్, మలికల మల్లికార్జున పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఏపీజీబీ అసిస్టెంట్ మేనేజర్ మృతి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రామ్మోహన్‌రావు గుండె పోటు తో మరణించారు. రామ్మోహన్ రావు పులివెందుల పట్టణములో నివాసం ఉంటూ జిల్లా ప్రధాన కేంద్రంలో ఇన్ స్పెక్షన్ విధులు కొనసాగిస్తున్నారు. గురువారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో రామ్మోహన్ రావుకు చాతి నొప్పి వచ్చింది. ఈ విషయం తెలుసు కున్న కుటుంబ సభ్యులు వైద్య చికిత్స కోసం వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి క్షీణిం చడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్మోహన్ రావు మరణించారు.

# సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

### ఇసి దినేష్ రెడ్డి



వేముల. మేజర్ న్యూస్: సంక్షేమ పాలన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యం అని, ప్రజా పాలన కోసం ప్రతి ఒక్కరూ మరో సారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించి ఎంఎల్ఏగా జగన్ మోహన్ రెడ్డి కి,ఎంపీ గా అవినాష్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తు కే ఓటు వేయాలని ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేముల మండలం లోని పేర్నపాడు,గొల్లల గూడూరు గ్రామం నందు ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం ను వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి మాజీ జడ్పీటీసీ నాగెళ్ళ సత్య ప్రభవతమ్మ,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల పరిశీలకులు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ లింగాల రామ లింగారెడ్డి, డాక్టర్ వై.సతీష్ కుమార్ రెడ్డి, పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి లతో కలిసి చేపట్టారు. పేర్నపాడు, గొల్లల గూడూరు గ్రామలలో ఇంటి ఇంటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అలాగే గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుక వచ్చారు అని,అలాగే పులివెందుల నియోజక వర్గం ను పాడ నిధులతో ఎంతో అభివృద్ధి చేశారు అని,రాబోయే కాలం లో ప్రజలకు మరింత సంక్షేమం ను అందిస్తారు అని కావున ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి వేయించి మరోసారి జగన్ మోహన్ రెడ్డి పాలన తీసుక రావాలి అని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి,అవినాష్ రెడ్డి లకు గతం లో కంటే పెద్ద ఎత్తున మెజారిటీ అందించాలని కోరారు.పేర్నపాడు, గొల్లల గూడూరు గ్రామాల్లో అడుగడుగునా ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి కి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా పేర్నపాడు రామాలయం లో, గొల్లల గూడూరు శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజా పాలన కోసం మరోసారి జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించండి అని ఓటర్లను అడిగారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పేరం గంగిరెడ్డి, మాజీ అధ్యక్షులు నాగెళ్ళ ఈశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,ఎంపీటీసీ బాబ్జన్, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, చంద్రశేకర్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మి కాంతమ్మ, లక్ష్మీదేవి, రామాంజనేయులు రెడ్డి, శ్రీను, నాగప్పా, అర్జున,మాజీ సొసైటీ అధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, బస్ సుబ్బారెడ్డి, యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, లాయర్ హరినాథ్ రెడ్డి,అన్నారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి, ధర్మతేజ రెడ్డి,చల్లా సునీల్‌కుమార్, సందీప్, వంశి, కిషోర్ రెడ్డి, నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని ఓడిద్దాం

### ఏఐటీయూసీ సాంబశివ,తోపు కృష్ణప్ప పిలుపు




మదనపల్లె, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి అన్ని విధాల ద్రోహం చేసిన బీజేపీ తరపున పోటీ చేసున్న రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని ఓడిద్దామని, ప్రజా స్వామ్య పరిరక్షణ,రాజ్యాంగ రక్షణ కోసం ఇండియా కూటమి సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులకు అన్నమయ్య జిల్లాలో కార్మిక వర్గం, శ్రమజీవులు,మద్దతు ఉంటుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప తెలిపారు.శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ, కృష్ణప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటి పడటానికి బీజేపీ, ఆ పార్టీకి వంత పాడుతున్న అధికార,ప్రతిపక్ష పార్టీలే కారణమన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే తరువాత ఇక ఎన్నికలు ఉండవని ఇప్పటికే మేదావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ ఆపాలని కోరారు. బీజేపీ అధికారంలో ఉన్న పదేళ్ళలో అనేక పరిశ్రమలు మూతపడ్డాయని, కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం ఇస్తామన చెప్పి మోసం చేశాడని ఆరోపించారు. కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బీజేపీ, వైసిపి ప్రభుత్వాలను ఈ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ అద్యక్షులు రెడ్డప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మదనపల్లి డివిజన్ కార్యదర్శి చంద్రశేఖర్,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు హరి పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం



రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థుల కోసం పాలిటెక్నిక్ కోర్సులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ మోటివేషనల్ సంబంధిత సంస్థ ఇంపాక్ట్ ప్రతినిధి నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల కనపరిచి కోర్సు మొదటి సంవత్సరము నుండి ప్రణాళికను సిద్ధం చేసుకుని అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో మారుతున్న మార్పులను గమనిస్తూ అన్ని అంశాల యందు మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరక్టర్ హాజరైన విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పిస్తూ శాస్త్ర ,సాంకేతిక రంగం భవిష్యత్తును శాసిస్తుందని, పాలిటెక్నిక్ కోర్సు ఎంచుకున్న , విద్యార్థులకు అపార ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ నందు కంప్యూటర్ సైన్స్,ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ,మెకానికల్ మరియు సివిల్ విభాగాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పాలీసెట్ ప్రవేశ పరీక్ష యందు అర్హత పొందిన ప్రతి విద్యార్థికి కళాశాల ఫీజు ప్రభుత్వమే భరిస్తుందని, అకడమిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ యందు ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కళాశాలలో అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఈ సెట్‌కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. మొబైల్ వినియోగం మరియు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాలిటెక్నిక్ అడ్మిషన్ మరియు కోర్సు తదితర అంశాలపై వివిధ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ విభాగపు ఇన్‌చార్జ్ వి. ప్రతాప్ రావు , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజేయుడు ఎవరో?

మొదటిపేజీ తరువాయి

సాధించాలని తలంపుతో ఉన్నారు. వీటికి తోడు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఎన్నికల రణక్షేత్రంలో ముందుకెళ్తున్నారు. రాయచోటిలో టిడిపి విజయం సాధించాలని తలంపుతో నియోజకవర్గాన్ని జల్లెదపట్టి చుట్టేస్తున్నారు. ప్రతి మండలం, ప్రతి గ్రామం, పల్లెల్లో ప్రతి ఒక్కరిని అప్యాయంగా కలుస్తూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు.

**ఇరు పార్టీల నాయకులు పోటాపోటీగా ప్రచారం :**

వైసిపి నుంచి గడికోట శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నుంచి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండడంతో ఏ పార్టీ అభ్యర్థులు విజేతగా నిలుస్తారనే ప్రశ్నకు ఈ నియోజకవర్గంలో నివసించే పజలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది గత మూడు దపాలుగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నారని చెబుతున్నారు. మరోవైపు టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మంచి పేరు ఉంది. మందల, గ్రామస్థాయి నేతలతో పరిచయాలు ఆయనకు కలిసి వచ్చే అవకాశం ఉందని కొంత మంది చెబుతున్నారు. మొత్తంగా రాయచోటి నియోజకవర్గంలో ఖచ్చితంగా ఎవరు గెలుస్తారోచెప్పలేని పరిస్థితి రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ నియోజకవర్గంలో ఎవరు గెలిచినా స్వల్ప మెజారిటీతోనే గెలుస్తారని రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. గత మూడు పర్యాయాలు రాయచోటి నియోజక వర్గంలో ప్రజలు వైసీపీకే అనుకూలంగా ఉన్నారు. ఈ సారి మాత్రం మార్పు కనిపించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. టీడీపీ అభ్యర్థి బాగా కష్టపడితే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఉంటాయి.

**రాత్రిపూట చర్చలు :**

వేసవి ఎండలు మండుతుండడంతో ఉదయం పూట ఇరుపార్టీల నాయకులు ప్రచారాలు అంతర్గత సమావేశాలు నిర్వహించి మధ్యాహ్నం పూట విశ్రాంతి తీసుకుంటున్నారు. సాయత్రం నుంచి రాత్రి వరకు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులతో చర్చిస్తుంటారు. ఈ సమయంలో గత 5 ఏళ్ల కాలంలో తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొమని నాయకుల దృష్టికి తీసుకొని వస్తున్నారు. ఇకపై అటువంటి లోపాలు లేకుండా సరి చేసుకుంటామని బరిలో నిలిచిన నేతలు హామీలు ఇస్తున్నారు.

## డిప్యూటీ సిఎం, మేయర్ ఇంటింటి ప్రచారం



కడప రూరల్ మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిప్యూటీ సీఎం ఎస్ బి అంజాద్ భాషా, మేయర్ కె సురేష్ బాబు లు ముఖ్య అతిథులుగా శనివారం ఈ శాన్య ప్రాంతం 2 వ డివిజన్ వైఎస్సార్ కాలనీ లో ఆ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, మేయర్ లు మాట్లాడుతూ ప్రజలకు మేలు జరగాలంటే ప్రజా ప్రభుత్వం తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా ను ఎం పి వైఎస్ అవినాష్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర చైర్మన్ పులి సునీల్ కుమార్ , కార్పొరేటర్ బాల స్వామి రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లె కొండు సంపత్ కుమార్, మహిళా నాయకురాలు చైతల్య తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలోకి వలసలు



దువ్వూరు, మేజర్‌న్యూస్ : దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తుమ్మల పెద్ద కొండారెడ్డి బ్రదర్స్ వైకాపా నుండి పుట్టా సమక్షంలో తెదేపాలో చేరారు.దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తుమ్మల వీర మునిరెడ్డి కుమారులు వైకాపా నాయకులు తుమ్మల పెద్ద కొండారెడ్డి, తుమ్మల శివశంకర్ రెడ్డి, తుమ్మల నారాయణరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి మైదుకూరు నియోజవర్గం తదితరులు మైదుకూరు టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది.పార్టీలో చేరిన వారందరికీ సముస్థితస్తానం కల్పిస్తానని అందరు నాకోసం కష్టపడి పని చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీ అందరిదని అలాగే మీకోసం నేను కూడా ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి తో పాటు సీనియర్ తెదేపా నేతలు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారాన్ని ఉద్యృతం చేయండి : పుత్తా



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కోరారు. వెల్లటూరు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోయే పథకాలను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఉవరంగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీ అంజని, పోతు సాంబశివరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పిండం చెన్నారెడ్డి, రెడ్డిపల్లి శివారెడ్డి, పరమేష్, బట్టి వెంకటేష్, చంటి రాజు, సుబ్బరాయుడు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో జోరు పెంచిన వైసీపీ అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ప్రచారంలో జోరు పెంచారు.ఆయనకు తోడుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,యువ నాయకుడు శశాంక్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్నారు.ఇందులో భాగంగా శనివారం మదనపల్లి రూరల్ బొమ్మనచెరువు,కోటవారి పల్లి,మాలేపాడు, ఎంచిపాడు పంచాయతీల నందు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారన్నారు.ఎన్ని కష్టాలు ఎదురైనా సంక్షేమ పథకాల అమలులో వెనుకాడని గొప్ప నాయకుడు అని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు వెలుగు చంద్ర, సర్పంచులు ఆనంద పార్థసారథి, గణేష్, సాలమ్మ, నారాయణ స్వామి, కొత్తపల్లి వైసీపి కన్వీనర్ మహేష్ బాబు, కొత్తఇండ్లు కన్వీనర్ హబీబ్, వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపులోనే బద్వేలు అభివృద్ధి సాధ్యం

### ఎన్.డి.విజయజ్యోతి



బద్వేలు, మేజర్‌న్యూస్: దశాబ్దాలుగా అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన హస్తం గుర్తుకు ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సామాజికంగా అన్ని వర్గాల ప్రజలు తోడ్పాటు అందించాలని నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి అన్నారు.శనివారం అట్లూరు మండలం లింగాలకుంట గ్రామంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు అభివృద్ధికి మలుపు అనే నినాదం ఎన్నో దశాబ్దాలుగా పేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో పెనవేసుకుని ఉంది అనడంలో అతిశయోక్తి కాదు అన్నారు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా గరీబి హటావో అనే నినాదంతో దేశంలో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న ఇందిరాగాంధీ నేటికీ ఎంతోమంది ప్రజల ఆరాధ్యదేవత అన్నారు అట్టడుగు వర్గాల ప్రజలకు చేయూతనందించే అంశంలో చిత్తశుద్ధితో పనిచేసిన కాంగ్రెస్ పార్టీకి కులమత ప్రాంతీయ భేదాలు లేవని దేశప్రగతే లక్ష్యంగా ముందుకు సాగే కాంగ్రెస్ పార్టీకి ప్రాంతీయ బేదాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే కుహనా రాజకీయ నాయకులకు కాంగ్రెస్ విలువ తెలియదు అని ఎద్దేవా చేశారు. బద్వేలు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అదే విధంగా కడప పార్లమెంటు అభ్యర్థి అయినా వైయస్ షర్మిల రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రైతులకు రుణమాఫీ 4000 రూపాయల వృద్ధాప్య పెన్షన్ దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్ ప్రతి నెల అందేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు మహిళా ఆర్థిక వికాసానికి 8000 రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించడంతోపాటు ప్రత్యేకంగా మహిళా సాధికారికత కోసం సోనియాగాంధీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా లింగాలకుంట గ్రామానికి చెందిన గంగయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు టిడిపి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షుడు అచ్యుత రాజు,గంగయ్య, విజయ్ కుమార్ రెడ్డి పగడాల నరసింహు చిన్న రామిరెడ్డి రాజారెడ్డి వెంకటరామిరెడ్డి మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కొనసాగించాలంటే

# మరోమారు జగన్ సీఎం కావాలి

### ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



గాలివీడు,ఏప్రిల్ 13(మేజర్ న్యూస్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కొనసాగింపునకు మరోమారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే అర్ రమేష్ కుమార్ రెడ్డి వివరిస్తూ ఓట్ల అభ్యర్థించారు. శనివారము మండలములోని నూలివీడు గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభిమానులకు మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి రూపంలో లభించిన తోడు ఊరూరా భారీ జనసందోహం మధ్య ఆత్మీయ ఆదరాభిమానాలు, స్వాగతాలతో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ రమేష్ కుమార్ రెడ్డిలకు నూలివీడు గ్రామ ప్రజలు నీరాజనాలు పలికారు. శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి నూలివీడులో ఇంటింటి ప్రచారం నిర్వహించి, సంక్షేమ పాలన అందాలంటే జగన్‌ను మరోసారి సీఎంను చేయాలని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆనంతరం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మరోమారు ఆశీర్వదించి అవకాశం ఇస్తే రెట్టింపు ఉత్సాహంతో మరింతగా అభివృద్ధి పనులు చేపడతామని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులు, సీఎం జగన్ సహకారం తో నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని ఎంఎల్‌ఏ అన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో రమేష్ కుమార్ రెడ్డి చేరడం హర్షణీయమన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్‌ఏ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిను మరోమారు ఆశీర్వదించి, ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు తో ప్రజల మనస్సులను చూరగొన్న జగన్, సమిష్టి కృషితో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ సాధిస్తామని వైఎస్‌ఆర్ సిపి అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. జగన్‌మోహన్ రెడ్డికి ఇంకో అవకాశం కల్పించాల్సిన భాధ్యత అందరిపై వుందన్నారు. సమిష్టి కృషితో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ సాధిస్తామని రమేష్ కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదు భూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి, మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మొద్దీన్ (ఎస్. కె ),వైసిపి మండల ఎన్నికల ఇంఛార్జి గడికోట సుదీప్ రెడ్డి,పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు,పార్టీ మాజీ ప్రజప్రతినిధులు,ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొజ్జ రోషన్నను గెలిపిస్తే నియోజవర్గ అభివృద్ధి చూపిస్తాం



బి కోడూరు మేజర్ న్యూస్ : బి కోడూరు మండలంలోని దంతేరపల్లి గ్రామంలో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. వారు మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి బొజ్జ రోశన్నను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజవర్గ అభివృద్ధి కూటమి తోనే సాధ్యమన్నారు. ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి జగన్ అధికారం చేపట్టి వారి స్వలాభం చూసుకున్నారు తప్ప ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయలేదని వారు అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబును సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి, పవన్ కుమార్, రామ మోహన్ రెడ్డి, గోడి రమణారెడ్డి, జనసేన నాయకుడు నంద కిషోర్, ఉట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి టిడిపిలోకి భారీగా వలసలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన షాజహాన్ బాషా

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్నికల సమీపిస్తున్న వేళ వైకాపా నుండి టిడిపిలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి. మదనపల్లి పట్టణం టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా సమక్షంలో 32 వార్డు నుండి టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,రామూర్తి నాయుడు,పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,వేల్పుల వెంకటేష్,కంచెర్ల మల్లికార్జున నాయుడుల సంయుక్త ఆధ్వర్యంలో టీడీపీ బూత్ 103 ఇంచార్జి ఆదినారాయణ సహకారంతో వైసీపీ బూత్ ఇంచార్జులు,నాయకులు, కార్యకర్తలతోపాటు 50 కుటుంబాలు చేరడం జరిగింది. వీరికి కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం షాజహాన్ బాషా మాట్లాడుతూ అమ్మచెరువుమిట్ట మరియు 32వ వార్డుకి చెందిన మహిళలు, ప్రజలు చేరడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి యాదగిరి దొరస్వామి నాయుడు,మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,నాగూర్ వలి, షంషీర్, రాష్ట్ర నాయిబ్రహ్మ సాధికార సమితి నాయకులు మంగళ ప్రభాకర, కత్తి లక్ష్మన్న, విజయ్ కుమార్, బావాజాన్,డాన్స్ రెడ్డప్ప,బాలమాలి శేఖర్,బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),చేనేత విభాగం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, నరసింహులు, జివి నాయుడు, శంకర్, ముంబై దుర్గా తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పులివెందులలో గెలుపే ధ్యేయంగా

# టిడిపి ఎన్నికల ప్రచారం



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా టిడిపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తోంది. టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. కూటమి భాగస్వామ్యులైన జనసేన బిజెపి కూడా కూటమి అభ్యర్థి అయిన బీటెక్ రవికి మద్దతుగా ఎన్ని కల ప్రచారాన్ని చేస్తున్నారు. పులివెందుల పట్టణంలోని నగరి గుట్టలో శని వారం ఉదయం బీటెక్ రవి తనయుడు మారెడ్డి రామిరెడ్డి ఆయన సోదరుని కుమార్తె డాక్టర్ మారెడ్డి సాహితీరెడ్డి టిడిపి అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. నగరి గుట్టలో ఇంటింటికి తిరుగుతూ ఎంతో ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను ఆలకిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హిస్తున్నారు. టిడిపి మేనిఫెస్టోలోని పథకాల గురించి ప్రజలకు వివరిస్తు న్నారు. టిడిపి ప్రచురించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఓటరుకు అంద జేస్తూ తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నారు. కచ్చితంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అప్పుడు పులివెందుల ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందని ప్రజలకు చెబుతున్నారు. కార్యక్రమంలో పులివెందుల టిడిపి నాయకులు, పట్టణ మాజీ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామి రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాసింవల్లి, లక్ష్మీదేవి, రమీజా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే బీసీల జీవితాల్లో వెలుగులు

### టిడిపి బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీతోనే బీసీల జీవితాల్లో వెలుగులు వస్తాయని టిడిపి బీసీ సెల్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు. శనివారం తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మండలం, వనమారెడ్డిగారిపల్లి, కడప క్రాస్ పంచాయతీలలో జయహో బీసీ డిక్లరేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఎన్డియే ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్, పెన్షన్ రూ.4000 వేలకు పెంపు,బీసీ సభ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు,34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణ,ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహకాలు పునరుద్ధరణ, చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్ధరణ,పెళ్లి కానుకలు లక్ష రూపాయలకు పెంపు తదితర పథకాలతో బీసీలకు మేలు జరుగుతుందన్నారు.బీసీ భవనాలుకమ్యూనిటీ హాల్ నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేయడం,బీసీ డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియచేశారు.ఈ సమా వేశంలో మండల కన్వీనర్ వై.జీ.సురేంద్ర, మాజీ సర్పంచ్ రుద్రబాలకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు, వై.పెద్దరెడ్డప్ప, వైపి ఆర్. నాయుడు, పి.శ్రీనివాసులు,వై.విశ్వనాథ,దేవరింటి చంద్ర, అశోక్, గంగరాజు, నాగేంద్ర, భాస్కర్, రైతు అధ్యక్షులు రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప,బిజెపి చిన్నప్ప, వై.జయరామి రెడ్డి, పి.రమణ, బి.అశోక్, వెంకటరామ, యు.ఆనంద, యు.సదాశివ, ఎల్.రవీంద్ర, ఏ.రెడ్డి గోపాల్, బి.వెంకటరమణ, జి.నారాయణరెడ్డి, పి.బాబు, పి.నారాయణ, యు. వెంకటరమణ, ఏ.శ్రీనివాసులు మండల నాయకులు ఎన్డియే కూటమి నాయకులు కార్యకర్తలు క్లస్టర్, యూనిట్, బూతు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ మాయమాటలు నమ్మొద్దు !

### పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: వైసీపీ మాయమాటలు, అసత్య ఆరోపణలు, కల్లబొల్లి మాటలు నమ్మొద్దని పులి వెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. శని వారం సాయంత్రం లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బీటెక్ రవి, ఆయన సతీమణి లతా రెడ్డి, కుమారుడు మారెడ్డి రామ్ రెడ్డి లు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. దేవిరెడ్డి సంజీవ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, ఓబుల్ రెడ్డి, మనోహర్ రెడ్డిలతో కలిసి ఇంటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు అందించే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. వృద్ధులకు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి నెల పింఛన్ 7 వేలు అందిస్తామని, ఆతర్వాత నెల నుంచి ప్రతి నెలా 4 వేలు పింఛన్ మీ ఇంటి వద్దకే తెచ్చి ఇస్తామని తెలిపారు. మహిళలకు కూడా ప్రతి నెల 1500 రూపాయలు, 3 గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు. రైతులకు 20వేలు ఆర్థిక సాయం అందజేస్తామని భరోసా ఇస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పులివెందుల, లింగాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో బిజెపి ప్రచారం



మేజర్ న్యూస్ ఒంటిమిట్ట..13 మండల కేంద్రమైన ఒంటిమిట్టలో శనివారం ఉదయం బిజెపి కార్యకర్తలు పార్లమెంటు లీడర్ తోట నాగేష్, మండల బిజెపి అధ్యక్షుడు బాలరాజు శివరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యకర్తలు ప్రచారంలో ప్రజలతో మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన రాజంపేట నియోజకవర్గం నుంచి ఎంపీ స్థానానికి పోటీ చేయుచున్న కిరణ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేయుచున్న సుగవాసి. బాలసుబ్రమణ్యాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోదుగుల నరసింహులు, రామయ్య, కొండయ్య, గురువుదీ వర్మ, ప్రతాపరెడ్డి, నరసింహులు ఇతరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలచే విస్తృత నాకాబంది, వాహనాల తనిఖీ



సిద్ధవటం, మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం మాచుపల్లి, బండి కనుమ, సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీలో శనివారం సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కేంద్ర బలగాలచే విస్తృత వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాం తంగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు గ్రామాల్లో సహకరించాలని,అక్రమ మద్యం, డబ్బు అరికట్టేందుకు కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాలతో డి.ఎస్.పి ఎస్ఎండి ఫరూక్ ఉత్తర్వుల మేరకు విస్తృత నాకాబంది వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాబయ్య, ఎస్ బి కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుగవాసికి బ్రహ్మారథం

### వైసిపి నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్న 100 కుటుంబాలు



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా కూటమి తరుపున పోటీ చేస్తున్న సుగవాసి బాల సుబ్రమణ్యంకు శనివారం మన్నూరు 18వ వార్డులో అనుములగుండం మనోహర్ ఆధ్వర్యంలో భారీ ప్రచార కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి తరపున పోటీ చేస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం వార్డులో పర్యటించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాజంపేటను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో భాగంగానే అనుమల గుండం మనోహర్ ఆధ్వర్యంలో వైసీపీ నుండి 50 కుటుంబాల వరకు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భం గా మనోహర్ మాట్లాడుతూ రాజంపేట టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుగవాసి బాల సుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు శక్తివంచన లేకుం డా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాజహాన్ బాషా గెలుపునకు

**మొదటిపేజీ తరువాయి**

షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుకు రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ అభ్యర్థికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి అధికారంలోకి వస్తేనే బీసీలకు బలం పెరుగుతుందని తద్వారా అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి అధిక నిధులు రాబట్టి అభివృద్ధిలో అగ్రపథాన నిలపడానికి ఎన్డీఏతో పొత్తు పెట్టుకోవడం జరిగిందని వివరించారు. ప్రజాహితం కోరే నాయకులను గెలిపించుకొని ఎన్డిఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకొంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును, కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అధికారం చేపట్టి రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులు పూర్తి చేయడమే కాకుండా మదనపల్లి జిల్లా కల సాకారమవుతుందని వెల్లడించారు. కావున ప్రజల కోసం పనిచేసే నాయకులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రెడ్డప్ప, మునిరత్న, నాగరాజు, గోపాల్, హరిబాబు బీసీ నాయకులు చందు, పెద్ద అమరప్ప, చిన్న అమరప్ప, చెన్ను నాగరాజ, హరి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి కుటుంబానికి పిచ్చి ముదిరింది

**మొదటిపేజీ తరువాయి**

పనిచేసిన ఏకైక ముఖ్యమంత్రిగా పేరు పొందాలని కేవలం పెద్దిరెడ్డి కుటుంబం చౌకబారు మాటలు మాట్లాడుతున్నారని అభివృద్ధి అంటే వారికి తెలియదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో కోట్లాది రూపాయలు ప్రాజెక్టులు తోపాటు ముఖ్య మంత్రి సహాయనిధి కోట్లాది రూపాయలు వెచ్చించానని ప్రతి పేదవాడికి తన వంతు సహాయంగా చేశానని ఆయన అన్నారు. ప్రస్తుతం మంత్రులు ఎంతోమంది ఉన్న అన్నమయ్య ప్రాజెక్టు, పింఛా డ్యామును, నిర్మించలేక కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కేవలం మంత్రి కుటుంబం అక్రమ మద్యం ఇసుక మైనింగ్ తదితర వ్యాపారాలతో వందలాదికోట్లు సొమ్ము చేసుకున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా తనకు రాజంపేట పార్లమెంటు సభ్యుడుగా గెలిపిస్తే భారత దేశ మ్యాప్ నందు రాజంపేట, రైల్వే కోడూరు ను అభివృద్ధి పటంలో నిలుపుతానని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రస్తుత ఇన్చార్జి రూపానంద రెడ్డి కార్యకర్తల్లో చక్కటి ధైర్యాన్ని నింపి మూడు పార్టీలను విజయవంతంగా నడిపేందుకు ఆయన శ్రీకారం చుట్టారని కార్యకర్తల అభిమానాన్ని చురగొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని జైలుకు తరలిస్తే అది కేవలం కోర్టులో కేసులు ఉన్నందువలన జైలుకు వెళ్లాడని ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని అన్నారు. పెద్దిరెడ్డి ఏదో ఒక మచ్చ తనపై వేయాలని కుట్రతో ప్రకటనలు చేస్తున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించాలని అన్నారు. రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా గుర్తించి కమలం గుర్తుపై ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పణతల సురేష్, మాజీ టిడిపి ఇన్చార్జ్ విశ్వనాథ నాయుడు, మాచినేని విశ్వేశ్వర నాయుడు, సాయి లోకేష్, సాయి వికాస్ రెడ్డి, గడ్డం చెంగల్ రాజు, గడ్డం చంగల్ రాయుడు, గుండుపాటి కిరణ్, జయప్రకాష్ నారాయణ వర్మ, అనిత దీప్తి, నాగేంద్ర, పగడాల వెంకటేష్, సంయుక్త, దాసరి రాజు వాణి, వెంకటేశ్వరరాజు, రవి కుమార్ రాజు, కమతం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో పోలింగ్

**మొదటిపేజీ తరువాయి**

పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిపేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు.. డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవిఎం, వివిప్యాడ్ చూపిస్తూ.. వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించడం.. పోలింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తించే వారికి ఎంతో ఉపయుక్తం అన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం శిక్షణా కార్యక్రమం తీరును పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణాధికారి, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్.. శిక్షణకు హాజరైన పివోలు, ఏపివోల అటెండెన్స్ షీట్లను పరిశీలించారు.

# అభివృద్ధి చేసుకుందాం

**మొదటిపేజీ తరువాయి**

నేతి వెంకటరమణ, లక్ష్మయ్య, వెంకట్రామరాజు, మల్లికార్జున, సుబ్బరామరాజు, వెంకట్రామరాజు, లక్ష్మయ్య, శివరామరాజు, జయచంద్రారెడ్డి, ఆంజనేయులునాయుడు, మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, నేతి రమేష్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ కమిటీల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనను ఆశీర్వదించండి

**- తువ్వపల్లి, అలిరెడ్డిపల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం**
**- సిఎం వైఎస్ జగన్, ఎంపి వైఎస్ అవినాష్‌లకు అఖండ మెజార్టీ అందించండి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని మాజీ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ ఆర్. శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మి గాయిత్రీలు ప్రజలను కోరారు. శనివారం మండలపరిధిలోని ఎగువ తువ్వపల్లి, అలిరెడ్డిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. అలాగే పూల వర్షం కరిపించి స్వాగతం పలికారు. ప్రతి గడప గడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ అందించిన సంక్షేమ, అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు ఓట్లు వేసి అఖండ మెజార్టీని అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సాగిందన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రజల వద్దకే నేరుగా ప్రభుత్వ పాలన కొనసాగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీకీ రెండు కళ్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి ప్రదీప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ నాగసుబ్బారెడ్డి, నాయకులు మనోహర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, తుషార్ నాగిరెడ్డి, కసిరెడ్డి ఆది తదితరులు పాల్గొన్నారు.

# దుష్ట పాలనను అంతమొందించాలి

**ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరద**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో దుష్టపాలనను అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు శనివారం సాయంత్రం తొండలదిన్నె గ్రామంలో జయహో బిసి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ సొంత తల్లి చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలకు ఎలాంటి పరిపాలన అందించేది అర్థమవుతుంది అన్నారు వివేకానంద రెడ్డి హత్య ఎవరు చేసింది ప్రజలందరికీ తెలుసునన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు గ్యాస్ సిలిండర్లు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎన్నో సంక్షేమ పథకాలు చంద్రబాబు ద్వారా అందుతాయి అన్నారు ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు బీసీ నేత చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ దివంగత ఎన్టీ రామారావు హయాం నుండి బీసీలకు సముచిత స్థానం తెలుగుదేశం పార్టీలో లభిస్తుంది అన్నారు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే బీసీలకు రాజ్యాధికారం లభిస్తుందన్నారు ముందుగా ఎమ్మెల్యే అభ్యర్థి వరద ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డికి టిడిపి నేత చెమికల పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి కొర్రపాడు రామచంద్రారెడ్డి ఇవి సుధాకర్ రెడ్డి తాటి శ్రీనివాసులు బొర్ర రామాంజనేయులు మాజీ సర్పంచులు బ్రహ్మయ్య కృష్ణారెడ్డి శ్రీనివాసులరెడ్డి ఖాదర్ భాషా కొట్టాల జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు అప్రమత్తతే వైద్యం



సంబేపల్లి, మేజర్‌న్యూస్ : వేసవిలో అధిక ఉష్ణోగ్రతలతో కలుగు వడదెబ్బకు అప్రమత్తతే వైద్యం అని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తెలియజేస్తున్నారు. శనివారం మండల పరిధిలోని గురిగింజకుంట గ్రామం మొరం కిందపల్లెలో వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వడదెబ్బ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు అధిక ఉష్ణోగ్రతను కలిగి ఉన్నాయని తద్వారా ప్రజలు వడదెబ్బ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు పుట్టడం, మగత నిద్ర ,ఫిట్స్ అపస్మారక స్థితి వంటి లక్షణాలు కలుగుతాయన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశాలలో చేర్చాలి చల్లనీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి శరీర ఉష్ణోగ్రత తగ్గినంతవరకు ఇలానే చేయాలి. ఫ్యాను గాలి చల్లగాలి తగిలేలా బాధితున్ని ఉంచాలి. ఉప్పు చక్కెర కలిపిన నీరు, గ్లూకోజ్ ,ఓఆర్ఎస్ ద్రావణాలను త్రాగించాలి. వడదెబ్బతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి నీరు త్రాగించకూడదు .వెంటనే బాధితున్ని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ ఆరోగ్య సమన్వయకర్తలు రవిశంకర్, సుదర్శన రాజు, ఎంఎల్‌హెచ్‌పి రామతులసి, ఏఎన్ఎం రెడ్డమ్మ, 104 డిఈఓ రాజు ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో వెల్లువల సంక్షేమ పథకాలు

**మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి**



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: జగనన్న రాష్ట్రంలో ఎక్కడా ప్రవేశ పెట్టనన్ని పథకాలను ప్రవేశపెట్టి వాటిని ప్రజల వద్దకే వాలంటీర్ వ్యవస్థ ద్వారా చేరవేశారని వైసీపీ ప్రభుత్వంలో వెల్లువల సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందజేశారని ఇటువంటి పాలన మళ్లీ రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను గెలిపించుకోవాలని మున్సిపల్ ఇంచార్జ్ వేసి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోనూ సాయంత్రం చిన్నరంగాపురం గ్రామంలోనూ ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్య క్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టినది ఒక జగనన్న మాత్రమేనని అన్నారు. వైయస్సార్ ఆసరా, చేయూత, అమ్మ ఒడి ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి తండ్రిని మించిన నాయకుడుగా జగనన్న చరిత్రలో నిలిచారన్నారు. అంతే కాకుండాసచివాలయం, ఆర్‌బికే వ్యవస్థలను ఏర్పాటు చేసి పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని దీని ద్వారా ప్రజల ప్రజల వద్దకే సచివాలయ ఉద్యోగులను పంపి ప్రభుత్వం నుంచి వస్తున్న అన్ని సంక్షేమ పథకాలను చేరేలా చేయడం జరిగింది అన్నారు. ఈ ఐదు సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మేము ఈ ప్రభుత్వం లో చేసిన మంచిని చూసి మరోసారి ప్రజలందరూ ఆశీర్వదించి జగనన్న మరియు అవినాష్ రెడ్డినీ అఖండ మెజారిటీతో గెలిపించి మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ప్రజలను కోరారు. ఇంటింటి వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లెపూర ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్, జే సి ఏ లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి, బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ గంగా మహేశ్వర్ రెడ్డి, బ్రాహ్మణపల్లి గ్రామ నాయకులు, చిన్న రంగాపురం కౌన్సిలర్, చిన్న రంగాపురం వైకాపా నాయకులు, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి , ఎర్రగుడి పాలెం డానియల్, యువ నాయకులు ప్రదీప్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీమ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### సీఈవో డాక్టర్ జయభారతి



కడప అర్బన్ మేజర్ న్యూస్: కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జేబీ హాస్పిటల్ నందు రోబోటిక్ కీళ్ల మార్పిడి చికిత్సలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాయల సీమలోనే ప్రముఖ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సల కేంద్రం గా జేబీ హాస్పిటల్ పేరుగాంచింది. రోబోటిక్ కీళ్ల మార్పిడి చేయించుకున్న వారితో కలిసి శనివారం నగరంలోని జేబీ హాస్పిటల్ లో ప్రముఖ కీళ్ల మార్పిడి, కీ హెూల్ సర్జన్ డాక్టర్ ఎస్.జహంగీర్ బాషా మీడియా సమావేశం నిర్వహించారు. రాయల సీమలోని మొట్టమొదటిసారి కీళ్ల మార్పిడిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 40 సంవత్సరాల పైబడి అపార అనుభవం కలిగిన వెలిస్ జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ వారి రోబో కీళ్ల మార్పిడి సర్జరీలు తన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోబోటిక్ అసిస్టెడ్ పద్ధతిలో కీళ్ల మార్పిడి చేయిం చుకోవడం ద్వారా అతి తక్కువ కోత, అతి తక్కువ రక్తస్రావం ఉంటుందన్నారు. అలాగే 100 శాతం ఖచ్చితత్వం ఉంటుంద న్నారు. ఈ విధమైన కీళ్ల మార్పిడి సాంకేతికత భారతదేశంలోనే అతి తక్కువ సెంటర్లలో చేస్తున్నారని అందులో ఒకటి జేబీ హాస్పిటల్ అని చెప్పారు. అనంతరం జేబీ హాస్పిటల్ సీఈవో డాక్టర్ ఎ. జయ భారతి మాట్లాడు తూ తమ హాస్పిటల్ నందు అతి కిష్టమైన 16 రోబోటిక్ సర్జరీలను డాక్టర్ జహంగీర్ భాష బృందం విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. రోబోటిక్ అసిస్టెడ్ పద్ధతిలో సర్జరీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ రోబోటిక్ ద్వారా స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నిక్, ఫాస్ట్ ట్రాక్ టెక్నిక్ ఉపయోగించామని చెప్పారు. జేబి హాస్పిటల్లో అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ ఉబేదుల్లా, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లులిజేబీ హాస్పిటల్ నందు రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జరీలు తక్కువ కోత, తక్కువ రక్తస్రావం,త్వరగా రికవరీ ప్రముఖ కీళ్ళమార్పిడి, కీహెూల్ సర్జన్ డా. జహంగీర్ భాష కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఉబేదుల్లా, డా.వెంకటేశ్వర్లు,ఓటి ఇన్చార్జి ప్రసాద్ బాబు, జేబీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## స్టీల్ ప్లాంట్ కాంగ్రెస్ తోనే సాధ్యం

### ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కడప ఉక్కు కర్మాగారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి అన్ని హంగులు ఉన్నాయన్నారు. చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు, మైలవరం తదితర అనేక మండలాల్లో కావాల్సిన భూమి, గండికోట, మైలవరం, బ్రహ్మం సాగర్, సోమశిల జలాశయాలు, విద్యుత్ కు సంబంధించి సమీపంలోనే రాయలసీమ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉందన్నారు. భూమార్గం, రైలు మార్గం, జలమార్గం, విమానమార్గం కలిగి ఉన్నాయన్నారు. సున్నపురాయి, డైనమైట్ తో పాటు కొంతమేర మాగ్నెట్ జిల్లాలో, పొరుగు జిల్లాలోని బళ్లారి, అనంతపురం, ప్రకాశంలో ఉన్నాయని తెలిపారు. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నోచుకోలేదన్నారు. 13వ షెడ్యూల్ ప్రకారం విభజన జరిగిన 6 నెలల లోపు కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింటే ఈపాటికి జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించిబడి ఉండేదన్నారు. అలాగే జిల్లాతో పాటు రాయలసీమ వ్యాప్తంగా ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు లభించి, వారి కుటుంబాలు బాగుపడేవి అన్నారు. అయితే దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి నోచుకోలేదన్నారు. విభజన జరిగిన 10 ఏళ్లు అయినప్పటికీ ఇటీవల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చావుకబురు చల్లగా పంపినట్లు కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యం కాదని లిఖిత పూర్వక సమాధానమిచ్చిందన్నారు. రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు ప్రైవేటు రంగంలో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామని ప్రగల్భాలు పలికాయని ధ్వజమెత్తారు. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు 2018 సంవత్సరంలో చంద్రబాబు ప్రభుత్వం మైలవరం మండలంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిందని, ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని తులసిరెడ్డి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపే సమయం దగ్గర లోనుంది

### మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి



పీలేరు మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వచ్చే నల 13వ తేదీ ఇంటికిటి పంపడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ అతని పాలనలో విసిగిపోయారని ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఇతను ఎప్పుడు ఇంటికి పంపాలా అనే సమయంలో ఎన్నికలు వచ్చాయని వీరి అరాచక పాలనను చూడలేకే మళ్లీ రాజకీయాల్లోకి వచ్చానని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం కలికిరి క్రాస్ రోడ్ లో నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేను 10 సంవత్సరాలుగా రాజకీయ సన్యాసం తీసుకున్నాను అని వీరి అరాచకాలు చూడలేక బిజెపిలో చేరానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నడ్డా రాజ్ నాథ్ సింగ్ ప్రోత్సాహంతో రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నిలబడ్డానని నా తమ్ముడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థిగా నిలబడ్డారని మీరందరూ కలిసి మా ఇద్దరు అన్నదమ్ములను గెలిపించే బాధ్యత మీపై ఉందని నా కుటుంబంలో 50 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని మేము ఎవరికీ ఎప్పుడు హాని చేయలేదని నానియోజక వర్గం అభివృద్ధి చేయాలని ధ్యేయం పెట్టుకున్నానని . మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు మిథున్ రెడ్డి, తమ్ముడు ద్వారకనాథ్ రెడ్డి వలే తప్పుడు కేసులు పెట్టలేదని పీలేరు నియోజకవర్గంలో 175 తప్పుడు కేసులు పెట్టారని అయినా మేము ధైర్యంగా ఎదుర్కొన్నామని మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంతకంత కసి తీర్చుకుంటామని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాకు జాతీయస్థాయిలో పెద్ద హెూదా ఇచ్చారని పీలేరులో సుమారు 1000కోట్లు విలువచేసే ఆస్తులను కాపాడానని అధికారంలోకి వచ్చిన వెంటనే ఆస్తులన్నీ ప్రభుత్వానికి స్వాధీనం చేస్తామని ఈనెల 18వ తేదీన తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని ఆయన తెలిపారు. అదేవిధంగా 24వ తేదీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ రాయచోటి వేస్తారని ఆయన తెలిపారు. తొలుత అన్నదమ్ములు ఇద్దరినీ గజమాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేల్ రెడ్డి భాష బెజవాడ దినేష్, ఇంతియాజ్ అహ్మద్, నల్లారి అమర్నాథరెడ్డి ప్రసంగించారు.

## వైసీపీ పాలనలో ప్రజలకు ప్రయోజనం చేసిఉంటే ఆదరించాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో ప్రజలకు ప్రయోజనం కలిగి వుంటే ఆ పార్టీ ని రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోసారి ఆదరించాలని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన కొత్తపల్లె పంచాయితీ లింగాపురం, తాళ్లమాపురం పంచాయితీ మూలవారిపల్లె లో స్థానిక వైసీపీ నాయకులు మల్లెల మురళీధర్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని స్థానికులు ఘనంగా స్వాగతించారు. ప్రజలందరు వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, పొందిన లబ్ది, అందిన సంక్షేమాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు గత పాలనకు, వైసీపీ పాలనకు వున్న వ్యత్యాసాన్ని గమనించి రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ని, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, కౌన్సిలర్ కమాల్ బాషా, వైసీపీ నాయకులు పాతకోట బల రామిరెడ్డి, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు, వైయస్ఆర్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువ తువ్వపల్లి, అలిరెడ్డిపల్లి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు చేరాయి. శనివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ కుటుంబాలకు మాజీ శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్. రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మదీనపురం, ఫక్కీర్ పల్లి గ్రామాలకు చెందిన అబ్దుల్ రహ్మాన్, దస్తగిరి, ఖాదర్ బాషా, అల్లాబకష్, పీరా, ముబారక్, కుమ్మరాంపల్లి మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, అలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి లతో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనను సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించడంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం

### ఇరువురు నిందితులు అరెస్టు



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 13: పెద్దతిప్ప సముద్రం మండలంలోని మారగానిపల్లి చెక్ పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం ములకలచెరువు ఎస్ఈబి సీఐ రామ్మోహన్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ములకలచెరువు మండలం, కాల్వపల్లికి చెందిన మార్కాపురం రాజు, మేకల రెడ్డెప్ప ద్విచక్ర వాహనంపై 768 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుబడ్డారు. మద్యంతో పాటు బజాజ్ డిస్కవర్ బైకును సీజ్ చేసి, కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఈబి సిఐ రామ్మోహన్ తెలిపారు.

## ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

### సి.ఐ. చిరంజీవి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రాజాసాహెబ్ పేటలో శనివారం సాయంత్రం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని, రాబోయే ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ ఎన్నికలకు సహకరించాలని కోరారు. కొత్త వారు ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. మద్యం, డబ్బుకు బానిస కాకూడదు అన్నారు. ఎవరి ఓటును వారు నిర్భయంగా చేసుకోవాలని అలాగే ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తారని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి పోలీసులు రవితేజ,రాజా తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎం.పి, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలిపే ధ్యేయంగా వైఎస్ఆర్ సీపీ నేతల కృషి

కలసపాడు: మేజర్‌న్యూస్: బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు కలసపాడు మండలంలోని గంగాయపల్లె నుండి అట్లూరు మండల చివరి గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాల ప్రజలకు వైసిపి అభ్యర్థులనుగెలిపించాలని కోరడంజరిగింది.కడప పార్లమెంటు అభ్యర్థి వై ఎస్ అవినాష్ రెడ్డి కి, బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధాలను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని బద్వేల్ నియోజకవర్గం రాజకీయ దురంధరుడు ఎమ్మెల్సీ డి సీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో కలసపాడు వైసిపి మండల ముఖ్య నాయకులు మొదలుకొని నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి, బద్వేలులో కూడా చైర్మన్ గురు మోహన్, బంగారు సీనయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, సగర కార్పొరేషన్ చైర్మన్ రమణమ్మ, పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి, గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ అడ్వైజర్ నాగార్జున రెడ్డిలు పట్టుదలగా అభ్యర్థి విజయానికి విశేష కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారనే విషయం తెలుసుకున్న అనంతరం గ్రామాల లోని అన్నివర్గాల ప్రజలను ప్రోత్సహిస్తూ ఇంటింటి ప్రచారం కూడా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బద్వేలు శాసనసభ ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, యం.పి.గా పోటి చేస్తున్న వై.ఎస్. అవినాష్ రెడ్డి ఈ సందర్భంగా, అన్నిమండలాల్లో అత్యధిక మెజారిటీ తెచ్చే విధంగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కోరారని. కలసపాడు ఎం.పి.పీ.నిర్మలా నారాయణ,వైసిపి,నాయకులు అంకనా గురివి రెడ్డి సహకార సొసైటీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, రాజుపాలెం సర్పంచ్ సు దా రామకృష్ణారెడ్డి ,యస్సీ కమిషన్



డైరెక్టర్ సగిలి సుదర్శన్‌తో పాటు మండల వైసీపీ నాయకులు పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నేతలు,పంచాయతీ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులును సమాయత్త పరుస్తున్నారని వైసిపి నాయకులు ప్రజా ప్రతినిధులు త్వరలో జరగనున్న ఎన్నికలలో ఎంపీ అభ్యర్థితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థికి కూడా అత్యధిక మెజార్టీ ఇచ్చి కలసపాడు మండలం నుండి భారీ ఆదిక్యతను తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో ఉన్న నియోజకవర్గం పరిధిలో, రాని విదంగా అత్యధిక మెజారిటీ తో ఆధిక్యత సాధించి నప్పుడే మనకు విలువ వస్తుందని కలసపాడు మండల నేతలు డీ సీ గోవిందరెడ్డి ఆశా భావం వ్యక్తం చేస్తున్నారన్న విషయం తెలిసిందే.మరోసారి బద్వేలు నియోజక వర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసరి సుధాను, ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి నీ కూడా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ముఖ్య నేతలకు దిశా నిర్దేశం చేసారని బద్వేల్ నియోజకవర్గ వైసిపి నాయకులు మండల. వైసిపి నాయకులు తెలిపారు.

## కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపిస్తే నియోజవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తాం



కోడూరు, మేజర్‌న్యూస్ : బి కోడూరు మండలంలోని దంతేరపల్లి గ్రామంలో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, , టిడిపి మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. వారు మాట్లాడుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి బొజ్జ రోశన్నను అఖండ గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజవర్గ అభివృద్ధి కూటమితోనే సాధ్యమన్నారు. ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి జగన్ అధికారం చేపట్టి వారి స్వలాభం చూసుకున్నారు తప్ప ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయలేదని వారు అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే చంద్రబాబును సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి ,పవన్ కుమార్, రామ మోహన్ రెడ్డి, గోడి రమణారెడ్డి, జనసేన నాయకుడు నంద కిషోర్, ఉట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపుతోనే బద్వేలు అభివృద్ధి సాధ్యం

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బిజెపి అభ్యర్థి రోషన్న, బిజెపి జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి

బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలులో బిజెపి కార్యాలయం ప్రారంభం పాల్గొన్న తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు బద్వేలు భవిష్యత్తు ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు శనివారం బద్వేలులో బిజెపి కార్యాలయాన్ని విజయమ్మ బిజెపి జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పలూరు రామ సుబ్బారెడ్డి కలిసి సంయుక్తంగా ప్రారంభించారు బద్వేలు అసెంబ్లీ బిజెపి అభ్యర్థి బొజ్జ రోశయ్య ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెండాలు వేరేనప్పటికీ అజెండా మాత్రం ఒకటేనని పేర్కొన్నారు.రాష్ట్రంలో కేంద్రంలో ఎన్ డి ఏ కూటమే విజయం సాధిస్తుందని వారు ఎంతో నమ్మకం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా నిరంకుశ పాలన సాగుతుందని వారు పేర్కొన్నారు.బిజెపితో తెలుగుదేశం జనసేన పార్టీలు కలవడంతో మూడు పార్టీలు మతవత్వ పార్టీలని వైకాపా ప్రచారం చేస్తుందని వారు ఆరోపించారు.ఇలా ప్రచారం చేయడం వల్ల తగిన రాజకీయ ప్రయోజనం పొందవచ్చునని వైకాపా భావిస్తుందని ఆ పార్టీ ఎత్తులు ప్రజల ముందు పనిచేయవని వారు పేర్కొన్నారు.వైకాపా రాజకీయంగా ఎప్పుడో దిగజారి పోయినట్లు వారు ఆరోపించారు.ప్రధానమంత్రి మోడీ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందు జగన్మోహన్ రెడ్డి రాజకీయం పనిచేయదని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో హిందువులు ముస్లింలు కలిసి ఎన్డీఏ విజయానికి కలిసి కట్టుగా ఐక్యమత్యంతో కష్టపడి పని చేస్తున్నట్లు వారు తెలిపారు.హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నట్లు ఆరోపించారు.ఆ పార్టీ ఎత్తులు



ఏమాత్రం ఎన్డిఏ ముందు ఏమాత్రం పనిచేయవని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేసినట్లు ఆరోపించారు. తోబుట్టువులు కూడా జగన్మోహన్ రెడ్డిని ఏమాత్రం నమ్మడం లేదన్నారు. దివంగత మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్యపై జగన్మోహన్ రెడ్డిని సైతం తోబుట్టువులు అనుమానించి ప్రజల ముందు బహిరంగంగా మాట్లాడుతున్నారంటే ప్రజలకు ఆయనపై ఎలా నమ్మకం ఉంటుందని వారు ప్రశ్నించారు. ఇంకా పలు విషయాలు వారు మాట్లాడారు.బద్వేలు అసెంబ్లీలో మొట్ట మొదటిసారిగా కమలం గుర్తు విజయం సాధిస్తుందని విజయవంతంగా బిజెపి జెండా ఎగుర వేస్తామని వారు ఎంతో నమ్మకంగా తెలిపారు.కార్యక్రమంలో మూడు పార్టీల నాయకులు బొమ్మన సుబ్బరాయుడు.వెంగళరెడ్డి బిగ్ బాస్, సుధాకర్ రెడ్డి, రమేష్, సతీష్, వనం నరసింహులు, కుప్పాల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన జగనన్న

### రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి



రాజుపాళెం, మేజర్‌న్యూస్ : పేదల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల గుండెల్లో జగనన్న నిలిచిపోయాడని మళ్లీ వైసీపీ జెండా ఎగరవేయాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రెండవ రోజు పర్లపాడు గ్రామంలో రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఆయన తనియుడు రాఘవేంద్రారెడ్డిలకు వైసీపీ యువ నాయకుడు కసిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి లను తిరుగులేని మెజార్టీతో గెలిపించాలన్నారు జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరాయని అన్నారు ఇప్పుడు అందించిన సంక్షేమల కన్నా ఎక్కువగా ప్రజలకు పథకాలు అందుతాయి అన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి మండల వైసీపీ కన్వీనర్ రాజారాం రెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ శేఖర్ రెడ్డి వైసిపి యువ నాయకులు జగదీశ్వర్ రెడ్డి గౌతమ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి బలరామిరెడ్డి వెంకటరెడ్డి చలపతి రెడ్డి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

## 19 లక్షలు నగదు పట్టివేత




రాజుపాళెం, మేజర్ న్యూస్ : వాహనాల తనిఖీలో భాగంగా గోపాయ పల్లె చెక్ పోస్టు వద్ద ఎలాంటి రసీదులు లేని రూ 19 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం సాయంత్రం రాజుపాళెం ఎస్ ఐ పి తులసి నాగప్రసాద్ తెలిపారు వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు డి.ఎస్.పి మురళీధర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేసి అక్రమంగా నగదు తీసుకుపోతే సోదాలు నిర్వహించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం కొండూరు గ్రామానికి చెందిన అయిరెడ్డి నాగ నాగలింగేశ్వర రెడ్డి నితనిఖీ చేయగా 19 లక్షలు నగదు లభ్యమయిందన్నారు ఈ నగదుకు సంబంధించి ఎలాంటి రసీదులు చూపించకపోవడంతో సీజ్ చేశామన్నారు ఈ తనిఖీలోప్రొద్దుటూరు రెండవ టౌన్ సిఐ జి అబ్దుల్ కరీం మూడవ టౌన్ ఎస్ఐ జ్యోతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే ఏపీ అభివృద్ధి : వరద



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే ఏపీలో అభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. శనివారం ఆయన మునిసిపాలిటి పరిధిలోని 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా ఈ ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు బాబు, మద్దిలేటి 10 మంది కార్యకర్తలు వరదరాజులరెడ్డిని కలసి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, వంగనూరు మురళీధరరెడ్డి, జంబాపురం రామాంజనేయులు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, దేవగుడి గోపాల్ రెడ్డి, జనసేన నాయకులు పత్తి శివకళ్యాణ్, జిలాన్, మురళి, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ ఓనేష్ సుబ్బారాయుడు, శంకర్ రెడ్డి, రమణ, రాజేష్, నాగరాజు, చెన్నయ్య, రాజకులాయప్ప , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద దర్గా ను దర్శించుకున్న సప్తగిరి



కడప సిటి. మేజర్‌న్యూస్: నగరం లోని అమీన్ పీర్ దర్గాను శనివారం ప్రముఖ కమెడియన్ సప్తగిరి, యువ హీరో అసిఫ్‌లు దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు వారికి దర్గా సాంప్రదాయం ప్రకారం నిర్వాహకులు స్వాగతం పలికారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దర్గా విశిష్టతను అడిగి తెలుసుకున్న ప్రముఖ కమెడియన్ సప్తగిరి, యువ హీరో ఆసిఫ్ తదితరులు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం ప్రత్యేక పూజలు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: రాబోయే 2024 ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న సందర్భంగా దేవుని కడపలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని తొలి గడప దేవుని కడప అని ఈ ఆలయాని ఎంతో ప్రాచీన చరిత్ర ఉందన్నారు ఇక్కడే శ్రీకృష్ణ దేవరాయలు కాలం నాటి చెరువు ఉందని దాన్ని అభివృద్ధి చేసేందుకు గత రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్న ఈ చుట్టూ ఆయకట్టు వ్యవసాయ భూములకు ఈ చెరువు నీరు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు మళ్లీ తాము అధికారంలోకి వస్తే మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు ఇందులో ఆ పార్టీ నాయకులు సమర్నాథ రెడ్డి స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాస్తూ గుడిసెలు దగ్ధం



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో ఉన్న సినిమా థియేటర్ ఎదురుగా ఉన్న పూరిగుడిసెలు శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు దగ్ధమైనట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు ఈ ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట లేక ఏదైనా సిగరెట్టు కాల్చి వేయడం వల్ల అన్న కోణంలో విచారణ చేపట్టారు ప్రమాదం జరిగిన వెంటనే గాంధీ వీధికి చెందిన నాయకులు మౌల, నవీన్‌లు సంఘటన స్థలాన్ని చేరుకొని అగ్ని ప్రమాదం నుండి కొన్ని వస్తువులను రక్షించారు. అయితే గాలి విపరీతంగా వచ్చి ఉంటే మిగిలిన గుడిసెలు కూడా పూర్తిస్థాయిలో దగ్ధం అయ్యేటివని స్థానికులు తెలిపారు. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి తెలియజేస్తామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## వీరబల్లిలో ఇంటర్మీడియట్ 90 శాతం మంది పాస్



వీరబల్లి, మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు మార్చి 2024 పబ్లిక్ పరీక్షలు నందు మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం 90 శాతం, 100శాతం అన్నమయ్య జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినది. అలాగే 2022 మార్చి పబ్లిక్ పరీక్షలలో 45% మొదటి సంవత్సరంలో జిల్లాలో మొదటి స్థానం, అలాగే 2023 పబ్లిక్ పరీక్షలలో 76శాతంతో రెండో సంవత్సరంలో ఉమ్మడి కడప జిల్లాలో మొదటి స్థానం సాధించడం జరిగినది. దీనిపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వీరబల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ 2021 ప్రిన్సిపాల్ బాధ్యతలు చేపట్టిన జి. రఘురామయ్య కృషి వల్ల సాధించడం జరిగినది అని నాడు 70 మంది విద్యార్థులు ఉన్న కళాశాల సంఖ్యను 200కు పెంచడం, మౌలిక సదుపాయాల పరంగా కళాశాలకు దాతల సహకారంతో మంచినీటి సదుపాయం, చక్కటి మరుగుదొడ్లు, పచ్చని చెట్లు పెంపకం, 10 లక్షల వ్యయంతో మైదానాన్ని ఏర్పాటు చేసుకోవడం, లైబ్రరీ పునరుద్ధరణ, నాడు- నేడు ద్వారా 35 లక్షలు వెచ్చించి కళాశాల రూపురేఖలు మార్చడం, విద్యార్థులలో కూడా క్రమశిక్షణ, సమయపాలన, %చీుూ% ద్వారా సమాజ సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వలన ఎన్నడూ లేని ఇన్ని సదుపాయాలు కల్పించి కళాశాల నేడు కళ కళలాడుతుందని, నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్ అజమతుల్లాకు సహకారం అందిస్తామని మండల ప్రజలు తెలియజేసారు.

## విజయ్ జ్యోతిని ప్రజలు ఆశీర్వదించండి

### కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన సిపిఐ




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజలు శ్రేయోభిలాషులు, బంధువర్గం, మద్దతుతో రాబోయే ఎన్నికల్లో విజయ పతాకం ఎగురవేస్తామని బద్వేల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.డి. విజయ జ్యోతి పేర్కొన్నారు. కడపజిల్లా పోరుమామిళ్ళ పట్టణం లోని విజన్ కోచింగ్ సెంటర్ ఆవరణ లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతు పలుకుతూ సీపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి రవి అధ్యక్షతన నాలుగు మండలాల కౌన్సిల్ సమా వేశం నిర్వహించారు.ఈసమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో ,రాష్ట్రంలో ఇండియా కూటమి అధికారపీఠం ఎక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి 10 సంవత్సరాల నుంచి దేశాన్ని అస్తవ్యస్తం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి మాట్లాడుతూ అందరికీ సేవలు చేసి , అభివృద్ధి కోసం పాటు బడే వారిని గుర్తించి ఓట్లు వేసి గెలిపించి చట్ట సభలకు పంపాలన్నారు. ఓటు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని సరైన నాయకుల్ని ఓటు ద్వారా ఎన్నుకొని అసెంబ్లీకి, పార్లమెంట్ కు పంపించాలని నేటి పరిస్థితుల్లో దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ అవసరం రాష్ట్రానికి ఉందన్నారు. మీఅమూల్య ఓటును వేసి వేయించి తనకు, పార్లమెంట్ అభ్యర్థి షర్మిలను గెలిపించాలని ఆమె కోరారు. ఇండియా కూటమి అభ్యర్థి విజయజ్యోతి కి సిపిఐ మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. రబ్బరు స్టాంపులకు ఓటువేసి మనం తప్పు చేయవద్దని, చట్టసభల్లో మనకోసం పాటుబడి అభివృద్ధి కోరేవారికి ఓటు వేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుఅన్వర్ మాట్లా డుతూ దేశంలో రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ప్రజల సొమ్మును కర్పూర హారతి చేస్తున్నాయని, ఇలాంటిపార్టీలకు బుద్ధిచెప్పే అవకాశం వచ్చింద న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్మిక సభ్యులు పిడుగు మస్తాన్, సుబ్బారెడ్డి,జాకోబ్, ఫిరోజ్,విశ్వాసం, షాహిద, గర్రమ్మ, యర్రబల్లి, నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## వైద్య సేవలపై ప్రజల్లోనమ్మకం కలిగేలా పని చేయాలి



సంబేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్య సిబ్బంది పని చేయాలని డిఎంహెచ్ఓ కొండయ్య తెలిపారు. శనివారం దేవపట్ల ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. హాజరు రిజిస్టర్ ప్రకారం సిబ్బంది, అందరూ హాజరయ్యారా లేదా అని తెలుసుకున్నారు. ఓ వైద్యుడు విధులకు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు . తాను ఈ మార్గంలో వెళ్లే ప్రతిసారి దేవపట్ల ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తానని తెలియజేశారు. దేవపట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ఒకప్పుడు మంచి అభిప్రాయం ప్రస్తుతం ఆ అభిప్రాయాన్ని ఇక్కడ సిబ్బంది కాలరాస్తున్నారని తెలిపారు.ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని పనిచేయాలని తెలియజేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేష్ ,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## 16న నెలనెలా సీమ సాహిత్యం

కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: యోగివేమన విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహి స్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 131వ సదస్సును ఈ నెల 16 వ తేదీ మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి రామప్ర సాద రెడ్డి తెలిపారు ఈ 131వ సదస్సులో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా 'రాయల సీమ నాటకాలు, నటులు' అనే అంశంపై ప్రముఖ రంగస్థల నటుడు యస్.నాగముని (మధుబాబు) ప్రసంగిస్తారన్నారు. అనంతరం ఆయనచే శ్రీకృష్ణరాయబారం నుండి మధ్య సీన్ శ్రీకృష్ణుడు ఏకపాత్రా భినయం ప్రదర్శన కూడా ఉంటుందన్నారు పేర్కొన్నారు.

## బగ్గు మంటున్న నిత్యవసరాల ధరల..!

### నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలు

బద్వేలు మేజర్‌న్యూస్: సామాజికంగా ఉన్నత వర్గాలు కొనుగోలు సామర్థ్యం అధికంగా ఉన్న ధనవంతులపే నిత్యవసర వస్తువుల ధరల్లో ఏర్పడే మార్పుల ప్రభావం పెద్దగా ఉండదు ఎటువంటి ఇబ్బందులకు గురైనది మాత్రం పేద మధ్యతరగతి ప్రజలు ప్రస్తుతం మార్కెట్లో బియ్యం ధర మేలు రకం అయితే దాదాపు 25 కేజీల టిక్కీ ధర రెండువేల రూపాయల వరకు పలుకుతుంది రంజాన్ ప్రభావంతో మసాలా దినుసులు ధర గణనీయంగా పెరిగింది నిత్యము అవసరమయ్యే వంట నూనెలు బగ్గు మంటున్నాయి లీటరు వేరుశనగ నూనె 220రూ ఇటీవల కాలంలోనే అన్ని రకాల నూనెల ధరలు 70 నుంచి 100 రూపాయల వరకు పెరిగిపోయాయి కందిపప్పు,మినపప్పు పెసరపప్పు తదితర పప్పు దినుసుల ధర 30 నుండి 40 శాతం పెరిగి పేదలకు దూరమయ్యాయి సాధారణంగా ధరల పెరుగుదలపై అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం కూడా ఉంటుంది యూరప్ దాన్యాకారంగా పిలవబడే ఉక్రెన్ ప్రభావంతో బియ్యం ధర ఒక్కసా రిగా పెరిగిపోయింది.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని రష్యా వద్ద ముడిచమురు కొనుగోలు చేయడంతో పెట్రోలు డీజిల్ ధరల్లో ప్రత్యేకమైన పెరుగుదల కనిపించకపోయినప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే రాష్ట్ర పన్ను అధికంగా ఉండడం వల్ల పెట్రోల్ ధర లీటరుకు 110 రూపాయలుగా ఉంది సాధారణంగా ధరలు పెరిగినప్పుడు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం వల్ల నిత్యవసరాలను బ్లాక్ మార్కెట్ కు తరలించే అక్రమార్కులకు కళ్లెం వేస్తుంది గతంలో చౌక దుకాణాలలో సాధ కారణంగా పేద మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే గోధుమ పామాయిల్ చక్కెర కంది పప్పు వంటి వస్తువులను సరఫరా చేస్తుండడం వల్ల బ్లాక్ మార్కెట్ వీరులు ఈ చౌక దుకాణాల ద్వారా పంపిణీ వస్తువులను నిల్వ వుంచే సాహసం చేయలేకపోయేవారు ఉక్రెన్ యుద్ధం వల్ల ఏర్పడిన బియ్యం గోధుమ వంటి ఆహార పదార్థాల కొరతను తమకు అనుకూలంగా అక్రమార్కులు మార్చుకుంటారని



ప్రభుత్వం భారత రైస్ పేరుతో సబ్సిడీ ధరకే బియ్యం అందించడంతో పాటు కరోనా కారణంగా ఏర్పడిన ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని ఉచిత రేషన్ బియ్యాని కూడా సరఫరా చేస్తున్న వల్ల బియ్యం ధరలో వచ్చిన మార్పు పేద వర్గాల పైన పెద్దగా ప్రభావం చూపలేక పోతుంది నాణ్యమైన బియ్యం కావాలని కోరుకునే మధ్యతరగతి ప్రజలు మాత్రం ఇబ్బందికి గురవుతున్నారు.ఎండల తీవ్రత పశుగ్రాసం కొరత వలన పాల ఉత్పత్తుల ధరలు సైతం సామాన్యుడి కి అందకుండా పోతున్నాయి కూరగాయలు ఇతర తల నుండి దిగుమతి చేసుకొని కూరగాయలు ధరలు మండిపోతుండడంతో స్థానికంగా దొరికే కూరగాయలు ఆకుకూరలతో సరిపెట్టుకోవలసి వస్తుంది మాస%శీ%హరులకు మాత్రం చికెన్ మటన్ ధరలో పెద్దగా పెరుగుదల లేనప్పటికీ విపరీతమైన ఎండల కారణంగా మాంసాహారాన్ని వినియోగించడం తగ్గించుకున్నారు.గతంలో మాదిరిగా అవసరమైన అన్ని నిత్యవసరాలు చౌక దుకాణాల ద్వారా సరఫరా చేసి ధరలను స్థిరీకరించి ప్రజల కొనుగోలు సామర్థ్యాన్ని పెంచకపోతే బడుగు జీవుల బతుకు బాధాకరంగా మారుతుంది.

## శ్రీచైతన్య విద్యార్థుల అద్వితీయ విజయం



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక బస్టాండ్ సమీపంలో గల విజయవాడ శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యద్భుత ఫలితాలతో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు కితాబునిచ్చారు. ఇందులో జూనియర్ ఇంటర్ ఎంపీసీ నందు ఆర్.తేజస్విని 470కిగాను 463 సాధించింది. అలాగే ఎస్.తరుణశ్రీ 470కి 460 మార్కులు, పి.వైష్ణవికి 440కి 423 మార్కులు, ఎం.హర్ష వర్ధన్ 500కి 472 మార్కులు,సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.రెడ్డి పావని 973/1000 మార్కులు,ఎంపీసీలో ఈ. నీరజ్ 1000కి 971మార్కులు మరియు బైపిసిలో ఆర్.గాయత్రి 1000కి 978 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా 400పైగా 30 మంది మరియు 900పైగా 29 మంది మార్కులు పొందారని చెప్పారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా శభాకాంక్షలు తెలిపింది. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కృషి చేస్తామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## నారాయణ విద్యార్థుల విజయకేతనం

**ప్రిన్సిపాల్ ఎ.తారకరామనాయుడు,ఏజీఎం డాక్టర్ పి.శ్రీనివాస్ వెల్లడి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలువరించిన ఇంటర్మీడి యట్ ఫలితాల్లో పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ ఎ.తారక రామనాయుడు,ఏజీఎం డాక్టర్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో 470 మార్కులకుగాను కె.యశస్విని -463,ఎస్.సాయి నందిని, ఎస్.అర్బిన్ తాజ్,ఎల్.రూహి జైబా, సుహానాలు సంయుక్తంగా-462 మార్కులు, బైపీసీలో 440 మార్కులకుగాను ఎ.మౌనిక 424 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000 మార్కులకుగాను 983,వి.సాయి మేఘన 981,బైపీసీలో వి.అక్షయ 977 మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారన్నారు. అదేవిధంగా మొత్తం 74 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం విశేషమన్నారు. పట్టణంలో వరుసగా మూడు సంవత్సరాలు ఉత్తమ ఉత్తీర్ణత సాధించడం గర్వంగా ఉందన్నారు. ఇంతటి అద్వితీయమైన ఫలితాలకు కారకులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు, ఇందుకు దోహదపడిన అధ్యాపక బృందానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నామన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధన దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని తెలిపారు.

## మిట్స్ కళాశాలకు బెస్ట్ పెర్ఫార్మర్ అవార్డు



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ యొక్క సైంటిఫిక్ సొసైటీచే నిర్వహించబడిన సమావేశంలో ప్రదర్శించిన పరిశోధన పత్ర పరిశోధనను వివరించినందుకు గాను బెస్ట్ పేర్మర్ అవార్డును అందు కున్నట్లు ఆయన అన్నారు. బి.టెక్ చివరి సంవత్సరము చదువుతున్న ఇంద్రజ, లిఖిత జయంతిలు వర్చ్యువల్ ద్వారా ఏ మల్టీ-బ్యాండ్ సియర్‌పిన్స్‌కి ఆరోహెడ్ ఫ్రాక్టల్ యాంటెన్నా విత్ 3 సీఎస్ఆర్ 3 సీఎస్ఆర్"పై వివరించినందుకు గాను ఈ అవార్డును అందుకున్నట్లు అన్నారు. గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్ అభినందనలు తెలియాజేశారు.

## ఇంటర్ ఫలితాలలో తిరుగులేని కృష్ణారెడ్డి సిద్దార్థ కళాశాల

**- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి**



మదనపల్లె,మేజర్ న్యూస్: ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో కృష్ణారెడ్డి విద్యా సంస్థ విద్యార్థులు తిరుగులేని ఫలితాలను సాధించారు. శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి విద్యార్థులు పట్టణంలోని పలువురు ప్రముఖులచే మన్ననలు పొందారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో 1000 మార్కులుగాను ఎస్.మహేంద్ర బైపిసిలో 985,జి.వంశీకృష్ణ 980 ఎంపీసీ,యస్.రూసిత్ 976 బైపిసి,బి.బాలాజీ 976 ఎంపీసీ,డి.ప్రసన్న 974ఎంపీసీ,గాయత్రి 966, సి.ఈ.సి మార్కులను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యన్.కృష్ణారెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరం నందు ఎంపీసీ గ్రూపులో ఏ.వెంకట సాయి దీపక్ 470మార్కులకుగాను 465 సాధించింది. యస్.సుఫియాన్ 465,యస్.కావ్యశ్రీ 463,ఆర్.గీతిక 462,యస్.స్పందన 460, ఆర్.ఆదిత్య 460,బైపిసి గ్రూప్ నందు హరిత 440 మార్కులకుగాను 427,జాహ్నవి 424, సాధించినట్లు ఆయన తెలిపారు. సి.ఈ.సి నందు మదన్‌మోహన్ 500మార్కులకుగాను 465, యమ్. ఐశ్వర 463 సాధించారు. ఎం.ఈ.సి నందు లావణ్య 500 మార్కులకుగాను 464సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. కృష్ణారెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,అధ్యాపకులకు,అధ్యాపకేతర బృందానికి,ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న కళాశాలగా గుర్తింపు పొందడం సంతోషంగా ఉందన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పంచిపెట్టారు. మంచి విద్యను అందించిన కళాశాల యాజమాన్యా నికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నమాచార్యలో అంబేద్కర్ జయంతి



రాజంపేట, మేజర్ న్యూస్ బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 14వ తేదిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం కళాశాల టచ్ స్టోన్ విభాగం వారు అంబేద్కర్ విద్య, సమానత్వంపై ఆలోచనలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలలో వి కావ్య థర్డ్ ఇయర్ సిఎస్ఈ ప్రథమ బహుమతిని గెలుపొందారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభచాటిన విద్యార్థిని కావ్యను కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను ప్రస్తుత యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడలలో ముందుకు సాగాల న్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం బగుడు బలహీన వర్గాల ప్రజల అభివృద్దికి ఎంతో దోహదపడుతుందన్నారు. కావున విద్యార్థులు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎండ్ఎస్ హెచోడీ డాక్టర్ బి బాలనాగేంద్రప్రసాద్, టచ్ స్టోన్ ఇన్ చార్జ్ పి విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు జనార్దన్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాలలో వికలాంగుడైన కలిగిరెడ్డి జనార్దన్ రెడ్డి సహృదయంతో మొబైల్ వ్యాన్ ద్వారా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన కూడళ్ల లో మరియు వివిధ పాఠశాల వద్ద ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణీ చేస్తున్నాడు. వికలాంగుడైన మనో ధైర్యాన్ని కోల్పోకుండా నలుగురికి ఆదర్శం గా ఉండాలని సంకల్పంతో ఏదో విధంగా స్వచ్ఛంద కార్యక్రమాలలో జనార్దన్ రెడ్డి పాల్గొం టారు. అందులో భాగంగానే ఎండలు బాగా ఎక్కువ ఉన్న సందర్భంలో పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా పాఠశాలలు ప్రధాన సెంటర్లలో రోజు ఏదో ఒకచోట మజ్జిగ పంపిణీ చేయడం జరుగు తుంది. ఏది ఏమైనప్పటికీ జనార్దన్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని చెప్పుకోవచ్చు.

## ప్రాచీన సంపదను కాపాడుకోవాలి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ప్రాచీన సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాళ పత్ర గ్రంథ శాసన పరిశోధకులు నాగ దాసరి ముని కుమార్,సౌత్ ఇండియన్ టూరిజం హెరిటేజ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి జార్జిలు తెలిపారు కడప బుగ్గ వంక ఒడ్డున ప్రాచీన శ్రీ చెన్నకేశవస్వామి విగ్రహాల అవశేషాలు ఇటీవల వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో వారు మీడియాతో మాట్లాడారు ఇందులో శ్రీ మహా లక్ష్మీ దేవి,నాగ దేవత విగ్రహాలు ఇద్దరు ఆల్వార్ల విగ్రహాలు లభ్యమైనట్లు తెలిపారు ఇవి 13,14 శతాబ్దాలకు చెందినవి గా అభిప్రాయ పడ్డారు నగర శివార్లలో ఉన్న ఊటుకూరు సమీపంలోని సాయి ప్రతాప్ నగర్ బుగ్గ వంక నది ఒడ్డున ప్రాచీన కాలానికి చెందిన పురాతన దేవత విగ్రహాలు లభ్యమైనట్లు తెలిపారు వాటికిసంబం ధించిన విగ్రహ అవశేషాలను పరిశీలించి అవి శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, నాగదేవత విగ్రహం, ఇద్దరు ఆల్వారు విగ్రహాలు గా గుర్తించా మని పేర్కొన్నారు విగ్రహాలు లభ్యమైన ప్రాంతాన్ని సున్నితంగా సునిసితముగా పరిశీలించగా చెన్నకేశవ స్వామి వారి ఆలయము ను ఉత్తరాభిము ఖముగా బుగ్గ వంక నది ఒడ్డున విజయనగర రాజులు నిర్మించి ఉండవచ్చునని భావిస్తున్నారు

## శ్రీమదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థుల విజయదరహాసం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని శ్రీమదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల కరస్పాండెంట్ మహేశ్వర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం ఎం.ఇ.సి గ్రూప్ నందు 500 మార్కులకుగాను జి.యక్షిత-491,సి.ఇ.సి గ్రూపు నందు జి.గురుచరణ్-486 మార్కులు సాధించి మదనపల్లి టౌన్ ఫస్ట్‌గా నిలవడం గర్వకారణమన్నారు. ఎం.పి.సి గ్రూపు నందు 470 మార్కులకు గాను సి.రెడ్డి లోకేష్ 462,కే.అనిల్ కుమార్ 460, డి.జ్ఞానప్రియ-459,డి.సాయి ప్రణతి-458,ఎన్.మౌనిక-458, డి.పూజిత 455,ఎన్.మహాలక్ష్మి-455,పి.రెడ్డి రేవతి -455,పి.హరీష్-455 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి గ్రూపు నందు 1000 మార్కులకు గాను కె.వందన-981, బి.వెన్నెల -972,పి.నందిని-966, ఎం.శ్రీధర్-960, జి.పుష్ప-960, బి.పల్లవి - 956,యం.స్వాతి - 954,బై.పి.సి నందు యస్.చిట్టి - 974, సి.ఇ.సి నందు సి.భావన - 926 మార్కులు సాధించి సత్తాచాటారన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.

## వాలంటరీ వ్యవస్థపై కపటి ప్రేమ ఎందుకు చంద్రన్న

సిద్ధవటం ,మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం మాచుపల్లి, తురకపల్లె, మూలపల్లి, సంటి గారి పల్లె గ్రామాల్లో రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి అమర్నాద్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి మిథున్ రెడ్డి గెలుపు కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలపై, వాలంటరీ వ్యవస్థగ్రామ సచివాలయ కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు పై గడప గడప తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు వైసిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు భరత్ రెడ్డి, మండల వైసీపీ ఇంచార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు నీలకంఠ రెడ్డి ,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి సుబ్బారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి సలహా కమిటీ సభ్యుడు , అల్లం గోపాల స్వామి, వైయస్సార్ పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, జిల్లా వైఎస్ఆర్ యూత్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, మేకల కృష్ణారెడ్డి తదితర మండల వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ నేత భరత్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లపై ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఊసరవెల్లి రాజకీయాలు మాట్లాడుతున్నారని, వాలంటరీ వ్యవస్థ పై దుమ్మెత్తి పోసి వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన ప్రతిపక్ష నేత వారికి10 వేల రూపాయలు జీతం ప్రకటిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వాలంటరీ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేసిన వైకాపాకు ప్రజలు మండలంలో బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మండల అధ్యక్షులు నీలకంఠారెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అమలుపరిచిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అమలయాయని ప్రతి ఒక్కరూ వైకాపా ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నారని అన్నారు.

## వృద్ధులకు అన్నదానం, బట్టలు పంపిణీ



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, బట్టలు పంపిణీ చేశారు. శని వారం వేంపల్లె బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప, పద్మావతిల కోడలు బిందు పుట్టిన రోజు సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం, స్వీట్లు అందజేశారు. అనంతరం వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. తమ కోడలు బిందు పుట్టిన రోజు వేడుకల సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదా నంతో పాటు వారికి అవసరమైన బట్టలు పంపిణీ చేయడం జరిగిందని.. ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. సమాజంలోని అనాధల పట్ల శ్రద్ధ చూపి అండగా నిలవాలని బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నంబూరు వెంకట లక్ష్మమ్మ, సాయికుమార్, శ్రీధర్, సుదర్శన్, మధుసూదన్, లక్ష్మి, భాగ్యలక్ష్మి, మన్విత, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీలే తెలుగుదేశంపార్టీకి వెన్నముకలాంటివారు

### టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని సోములవారిపల్లె భారత్ కళ్యాణమండపము నందు నిర్వహించిన జయహొ బీసి కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని సోముల వారిపల్లె భారత్ కళ్యాణమండపము నందు నిర్వహించిన జయహొ బిసి కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలే తెలుగుదేశం పార్టీకి వెన్నముకలాంటివారని బిసిలను అన్నివిధాలుగా అభివృద్ధికి తోడ్ప డెపార్టీ తెలుగుదేశమని వచ్చే ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించడమైనది. ఈ కార్యక్రమంలో , మా జీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, బేపారి బషీర్ అహ్మద్,నాయకులు బొర్రా రామాంజనేయులు,చల్లా రాజగోపాల్, తాటిశ్రీనివాస్, తల్లమాపురం మల్లిఖా ర్జున, వేణుగోపాల్, గంగరాజు,సుబ్బరాజు, జిసిపుల్లయ్య, శ్రీనివాస ఆచారి, జనసేన జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు వైద్య పరీక్షలు



మదనపల్లి మేజర్ న్యూస్:పోలీసులు ఆరోగ్య సూత్రాలు పాటిస్తే విధి నిర్వహణలో ఎలాంటి ఒడిదుడుకులకు తావు ఉండదని జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాలతో శనివారం మదనపల్లి రెండో పట్టణ పోలీసులు, స్థానిక జిల్లా ఆస్పత్రిలోని వైద్యుల దగ్గర జనరల్ చెకప్‌లు చేయించుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న మొత్తం సిబ్బంది తో పాటు సీఐ యువరాజు, ఎస్ఐ వెంకట సుబ్బయ్య లు జనరల్ చెకప్పులు చేయించుకున్నారు. బీపీ, షుగర్ సమస్యలు ఉన్న పోలీసులను గుర్తించిన వైద్యులు వారికి మందులు మాత్రలు అందిం చారు. ఈ సందర్భంగా టూటౌన్ సీఐ యువరాజ్, ఎస్ఐ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. పోలీసులు విధి నిర్వహణలో అనేక ఒత్తిళ్ల కారణంగా రకరకాల జబ్బులకు గురవుతుంటారని తెలిపారు. అలాంటి సమస్యల నుంచి ఉపశమనం పొంది. ఆరోగ్య సమస్యల నుంచి బయట పడేందుకు పోలీ సులకు జనరల్ చెకప్పులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు.

## షర్మిల అసత్య ఆరోపణలు మానుకోండి

### వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి




పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: వైఎస్ వివేకా కేసులో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పైన ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రెసిడెంట్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు అభ్యం తరం వ్యక్తం చేశారు. పులివెందుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ని హంతకుడు అంటూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలు సరికాదని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మంచితనం ఎలాంటిదో కడప జిల్లా ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారికి ఆర్థికంగా అండదండలు అందిస్తున్నది ఎవరో షర్మిల ఆలోచించుకోవాలని అన్నారు. షర్మిల చేసిన ఆ వ్యాఖ్యలు వినడానికే చాలా భయంకరంగా ఉన్నాయన్నారు. మసి పూసి బూ డిద జల్లి తుడుచుకొమంటారని తుడుచుకుంటూ పోతే తిడుతూనే ఉంటారని తప్పుడు ఆరోపణలు మాట్లాడేవాళ్లు ఎంతైనా మాట్లాడుకోవచ్చని ఇటువంటి వారికి ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్ సీపీ విద్యార్థి విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధవటం మండలంలో సుగవాసి ఆత్మీయ పలకరింపు

### టక్కోలు, ఎస్సీ కాలనీలో మహిళలు మంగళహారతులు కోదండ రామాలయాన్ని దర్శించుకున్న, సుగవాసి మండలంలో గడపగడప ప్రచారానికి, ఏప్రిల్ 15న ముహూర్తం



సిద్ధవటం, మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలంలో రాజంపేట నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత పర్యటన చేశారు.టక్కోలు ఎస్సీ కాలనీ వాసులు మంగళ హారతులు పట్టారు. అనంతరం కోదండరామ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు గ్రామస్తులు ఘనంగా శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏప్రిల్ 15తేదీ నుండి ఇంటింటికి ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై కం పత్రాల పంపిణీ చేస్తామని తెలియజేశారు టక్కోలు ఎస్సీ కాలనీలో మహిళలు మంచినీళ్లు సరిగా రావడం లేదని చెప్పడం చాలా దురదృష్టకరమని కూత వే టు దూరంలో పెన్నా నది ఉండగా కాలనీ వాసులకు త్రాగునీరు అందించ డంలో ప్రభుత్వం విఫలమైందని, ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా కొన్ని వాగ్దా నాలు ఇవ్వలేమని ప్రతి ఒక్కరూ ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాదే శ్రీనివాసులు నాయుడు, సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి, రాజంపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాజా నాయుడు, మాచుపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చిరెడ్డి, డేగల వారి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి, అసెంబ్లీ బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, పార్ల శ్రీనివాసులు జ్యోతి సుబ్బారెడ్డి అయ్యప్ప నాయుడు, జింకా శివ, బండి ఓబులేసు, పొట్ట శివ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిస్సార్ అహ్మద్‌కు మద్దతుగా 23వ వార్డులో ప్రచారం

### హాజరైన వైసీపి ప్రజాప్రతినిధులు,నాయకులు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : బాబాయ్ అబ్బాయిల వార్డుగా ప్రసిద్ధిగాంచిన 23 వార్డ్ నందు వైఎస్సార్సీపీ ప్రచారం ఫుల్ జోష్ గా కొనసాగింది.మరోసారి సంక్షేమ పథకాల పాలనకు పట్టం కట్టాలని ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,23వ వార్డు కౌన్సిలర్ గిరిజ సాయి శేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం 23వ వార్డు నందు కౌన్సిలర్ గిరిజ సాయి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రచారానికి వైసీపీ పార్టీకి చెందిన కార్యకర్తలు,నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో హాజర య్యారు. ముఖ్య అతిథిగా హాజరైన కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి సాయి శేఖర్ రెడ్డి ఘన స్వాగతం పలికి అనంతరం షమీమ్ అస్లాం పుష్ప గు చ్ఛం అందచేసి,వైసీపీ కండువా కప్పి స్వాగతం పలికారు.శాలువా తో సన్మా నించారు.జైజగన్,జైజై జగన్ అంటూ పెద్దఎత్తున వార్డ్ నందు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మరోసారి ఆయనను ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను అభ్యర్థించారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దక్కింది.ప్రతి కులానికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి తగిన గుర్తింపును ఇచ్చారు.జగనన్న అమ్మఒడి,జగనన్న విద్యా కానుక,వైయస్సార్ చేయూత, జగనన్న ఆసరా వంటి పథకాలతో రాష్ట్రంలో సంక్షేమ పాలనకు తెరతీశారు.వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి ప్రతి ఇంటికి పింఛన్,బియ్యంతో పాటు పథకాలని ఇంటికే అందిస్తున్నారని కొనియాడారు.కుల మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి రాజకీయం చేయకుండా పథకాలు అందించడం జరుగుతుంది.సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాలకు సుపరిపాలన అందించాలని లక్ష్యంతో ప్రవేశపెట్టడం జరిగింది.ఈ వ్యవస్థ ద్వారా గ్రామ ప్రజలకు చాలా మంచి జరుగుతున్నదని కొనియాడారు.ఇటువంటి పాలనతో దేశంలోనే ఆంధ్ర రాష్ట్రాన్ని మొదటి స్థానం నిలిపిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వారు ప్రజలను కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్ అహ్మద్,ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డి పోటీ చేస్తున్నారని వారికి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసరెడ్డి,మాజీ కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి,కౌన్సిలర్ ముబీనా సలీం,వలసపల్లి రవి చంద్రారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

రాయచోటి, మేజర్ న్యూస్: దశాబ్దాల కాలంగా సంచార జాతులైన వడ్డెరలు రాజ్యాధికారం లేక ఎదుర్కొంటున్న సమస్యలు కోల్పోయిన హక్కుల కోసం రాయచోటి నియోజకవర్గ వ్యాప్తం గా ఉద్యమిస్తామని వడ్డెర నాయ కులు పిలుపునిచ్చారు.ఈనెల 14 ఆదివారం ఉదయం 10 గంటలకు అజయ్ రెసిడె న్సీలో ఏర్పాటుచేసిన వడ్డెర్ల ఆత్మీయ సమా వేశాన్ని జయప్రదం చేయాలని రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా వడ్డెర కులస్తులే కలిసి ఆహ్వా నించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 20 శాతం ఓటర్లున్నా రాజకీయంగా 2 శాతం కూడా ప్రాధా న్యత లేక ఓట్ల యంత్రాలుగా మిగిలి పోయామని కోల్పోయిన హక్కు లను పోరాడి సాధించుకుంటామ న్నారు.రాజకీయ పార్టీల కళ్ళద్దాలు తీసివేసి చూస్తే పూర్తిగా మోసపో యామని తెలిసి నిలదీయడానికి నిర్ణయించుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జీవానందం నాగము ని,నాగార్జున చంద్రశేఖర్ రామారా వు శివప్రసాద్ కోటి నారాయణ రామక్రిష్ణ సూరి రెడ్డెయ్య మారు తీశంకర్ శ్రీనివాసులు శ్రీరాములు రాంప్రసాద్ రామచంద్ర రమణ రామాంజులు వెంకటరమణ పాల్గొ న్నారు.